ప్రతిపక్షం
www.prathipaksham.in
సోమవారం 15.12.2025 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 265 పేజీలు:8 | ₹5
@prathipaksham | prathipaksham tv telugu


సౌతాఫ్రికాపై భారత్ విజయం 8



రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర

రిజర్వేషన్ తొలగింపునకు యత్నం

- గోల్వాల్కర్ సిద్ధాంతం దిశగా మోడీ, షా
- దేశంలో అక్రమాలతో పాలన సాగిస్తున్నారు
- ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు తొలగిస్తారు
- భూములు, ఆస్తులు కూడా లాక్కుంటారు
- ఓట్లను చోరీ చేసి అధికారం పొందారు
- రాహుల్ దానిని అడ్డుకుంటే దారి మార్చారు
- 'సర్' పేరిట కొత్త నాటకం మొదలు పెట్టారు
- రాహుల్ పోరాటానికి తెలంగాణ తోడుగా ఉంది
- దేశ ప్రజలంతా రాహుల్ కు అండగా నిలవాలి
- 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్ ధర్నాలో సీఎం రేవంత్

ఇప్పుడు రాహుల్, మల్లిఖార్జున ఖర్గే ఈ జాతి ప్రజల కోసం నిలబడి మోడీ, అమిత్‌షాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని సీఎం వివరించారురు. 'ఆర్‌ఎస్‌ఎస్, గోల్వాల్కర్ భావజాలన్ని ఓడించేందుకు రామ్‌లీలా మైదానంలో మనం ఇక్కడికి ఒకటిగా చేరాం. అక్కా, తమ్ముళ్లారా ఇది పోటీ కాదు. ఇది కాంగ్రెస్ సమస్య కాదు. ఈ సమస్య దేశానిది. దేశంలో పేదలది, దళితులది, ఆదివాసీ, మైనార్టీలది. ఈ సమస్య కోసం రాహుల్ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారని' సీఎం తెలిపారు. అందుకే రాహుల్‌కు మరింత బలాన్ని ఇచ్చి ఆయనకు అండగా నిలబడాలని కోరారు.

ప్రతిపక్షం నేషనల్‌బ్యూరో

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ దేశ ప్రజలను కోరారు. 'ఓట్ చోర్‌గద్దీ ఛోడ్' పేరుతో ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో 240 సీట్లకు బీజేపీని పరిమితం చేశామని తెలిపారు. 'మహాత్మా గాంధీ, అంబేడ్కర్ రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు గురించి చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు నిరాకరించారని అన్నారు. గాంధీజీ, అంబేడ్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు

...:: మిగతా 2లో

రెండో దశ సమాప్తం

అంతటా ప్రశాంతంగా ఓటింగ్

అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు



- రాష్ట్రంలో 85.86 శాతం పోలింగ్ నమోదు
- ఉదయం నుంచే బారులు తీరిన గ్రామీణ ఓటర్లు
- రెండో విడత 'పంచాయతీ'లోనూ 'కాంగ్రెస్' హవా
- 2,241 పైగా స్థానాలలో మద్దతుదారుల గెలుపు
- బీఆర్ఎస్ 1,187, బీజేపీ 268, ఇతరులు 624 విజయం
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- ప్రత్యేక బృందాలతో ఎప్పటికప్పుడు అధికారుల నిఘా


ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 14: రెండో విడత పంచాయతీ ఎన్నికలు చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసాయి. రాష్ట్ర వ్యాప్తంగా 85.86 శాతం పోలింగ్ నమోదయ్యింది. రెండో విడత ఎన్నికలలోనూ కాంగ్రెస్ మద్దతు దారులు సత్తా చాటారు. కాంగ్రెస్ తర్వాత రెండోస్థానంలో బీఆర్ఎస్ మద్దతుదారులు నిలిచారు. 3,911 సర్పంచ్, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. రాత్రి 11 వరకు ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,241కు పైగా స్థానాలలో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 1,187, బీజేపీ మద్దతుదారులు 268 స్థానాలలో, ఇతరులు 624 గెలుపొందారు. 331 స్థానాలలో ఇతరులు విజయం సాధించారు. ఎన్నికల అధికారులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపును చెపట్టారు. 415 సర్పంచ్, 8,304 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఉమ్మడి వరంగల్, మహబూబ్ నగర్ మెదక్, రంగారెడ్డి జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

నాయకుల మధ్య వాగ్వాదం

పరకాల ఎంపీడీవోపై హన్మకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉపయోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించడంలో ఆలస్యం చేయడంపై నిలదీశారు. పరకాల మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి

...:: మిగతా 2లో



మెక్సికో సుంకాలపై చర్యలు

మెక్సికో తీసుకున్న నిర్ణయం కారణంగా భారత ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం పడనుంది. మెక్సికో నిర్ణయంపై భారత ప్రభుత్వం స్పందించింది. మెక్సికో నిర్ణయంపై భారత్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

7



బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

భారతీయ జనతా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్‌ను ఆ పార్టీ నియమించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారం జారీ చేసిన అధికారిక ఉత్తర్వులో ఈ విషయాన్ని వెల్లడించారు.

7



మల్లన్న కల్యాణం కమనీయం

- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ
- వేడుకలను వీక్షించిన 30 వేల మంది భక్తులు
- స్వామి కల్యాణంతో జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- మల్లన్న నామస్మరణతో మార్మోగిన కల్యాణ వేదిక

...:: వివరాలు 2లో

కేసీఆర్‌కు వెన్నుపోటు ఖాయం


- హరీశ్‌రావుతో జాగ్రత్తగాఉండాలి
- రాష్ట్ర కేబినెట్ ప్రక్షాళనకు కసరత్తు
- నేను మంత్రివర్గంలోకి వచ్చేది లేదు
- పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఆదరణ
- గెలిపించిన గ్రామీణ ప్రజలకు ధన్యవాదాలు
- మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, డిసెంబరు14 : మాజీ మంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావుతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఏ క్షణంలోనైనా హరీశ్‌రావు వెన్నుపోటు పొడుస్తారని సూచించారు. ఎవరికైనా సీఎం కావాలని ఉంటుంది కదా! అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను కేటీఆర్ మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం ఆయన న్యూఢిల్లీలో మీడియా ప్రతినిధులతో తో చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ ఉంటే కవిత ఎందుకు బయటకు వచ్చేవారు కాదన్నారు. బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదని, వారు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ప్రక్షాళన కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయమే ఫైనల్ అంటూ, డీసీసీ పదవులలో బీసీలకు ప్రాధాన్యం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర కేబినెట్‌లోకి

...:: మిగతా 2లో






బంగ్లాదేశ్ వ్యతిరేక కార్యకలాపాలను అనుమతించం

రత్‌పై బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం చేసిన ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. బంగ్లాదేశ్ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎలాంటి రాజకీయ కార్యకలాపాలను అనుమతించేది లేదని స్పష్టం చేసింది.

7

'పరిషత్' ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్?

- ఎంపీటీసీ, జడ్పీటీసీలకూ నోటిఫికేషన్
- 23, 27 తేదీలలో విడుదలకు కసరత్తు!
- సర్కార్ నుంచి ఎస్ఈసీకి గ్రీన్ సిగ్నల్ ?
- రాజకీయ పార్టీలలో ఇక అసలు హడావుడి
- రిపబ్లిక్ డే రోజు జెండా ఎత్తేది కొత్త ప్రతినిధులే



ప్రతిపక్షం ఉత్తర తెలంగాణ బ్యూరో

కరీంనగర్, డిసెంబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈ నెల 23 లేదా 27 తేదీలలో విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తవుతున్న నేపథ్యంలో, తదుపరి దశగా మండల, జిల్లా స్థాయి ఎన్నికలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రామ సర్పంచ్,

...:: మిగతా 2లో



.. అనే నేను సర్పంచిగా

- ఒకే సమయం, ఒకే రోజు
- 20న సర్పంచుల ప్రమాణ స్వీకారం
- 12,700 పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు
- ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రతిపక్షం ఉత్తర తెలంగాణ బ్యూరో

కరీంనగర్,డిసెంబర్ 14: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20న బాధ్యతలు చేపట్టనున్నారు. ఒకే సమయం..

...:: మిగతా 2లో



హైదరాబాద్‌ను విస్మరించిన ప్రభుత్వం

హైదారాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల లోపాలు, ప్రజా రవాణా దుస్థితి, మంచినీటి సమస్యలు, క్రైమ్, డ్రగ్స్ పెరుగుదలపై ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండి పడ్డారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు.

...:: 3లో



ఓట్ చోరీ తోనే గెలిచారు

జేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఓట్లను చోరీ చేసి గెలుస్తోందన్నారు.

7

రాష్ట్రీయం

నగరంలో డ్రగ్స్ స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 14: పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టుబడుతునే ఉన్నాయి. ఆదివారం హైదరాబాద్‌లో నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, మాసబ్ ట్యాంక్ పోలీసుల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీఎంఏ విక్రయిస్తున్న పెడ్లర్ ఒకరు, ఇద్దరు సబ్‌పెడ్లర్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తోపాటు మూడు మొబైల్ ఫోన్లు, బైక్, కారు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ డ్రగ్స్ విలువు రూ. 4.65 లక్షలు ఉంటుందని నార్కొటిక్‌అధికారులు చెప్పారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్ తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు నిందితులు తమ విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. నిందితులు కార్తీక్ అలియాస్ అలెక్స్, బాలాజీ, దీపక్‌గా గుర్తించామన్నారు. 1 గ్రాము ఎండీఎంఏ డ్రగ్స్‌ను సాచెట్లుగా ప్యాకింగ్ చేసి విక్రయించినట్టు వారు తెలిపారని వెల్లడించారు. బాలాజీ గతంలో ఎన్‌డీపీఎస్ కేసులో నిందితుడిగా ఉన్నారని అధికారులు తెలిపారు. డ్రగ్స్ కేసులో ఎన్డీపీఎస్‌చట్టం కింద మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందని వెల్లడించారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- గుర్రంపల్లి సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సూచన



ప్రతిపక్షం, షాద్ నగర్, డిసెంబర్14: ప్రజలకు చేసే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లేడు చౌదరి గూడ మండలం గుర్రంపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన ఈరని జంగయ్యకు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సూచించారు. షాద్‌నగర్‌పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపల్లి సర్పంచ్‌జంగయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి గోపాల్, ఈరని చెన్నయ్యతో పాటు పలువురు ప్రతాప్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌జంగయ్య మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జంగయ్యను సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేసుకునే చక్కటి అవకాశం దక్కిందని, మంచి పాలనతో ప్రజల మన్నలను పొందాలని సూచించారు.



పంచాయతీల్లో కూడా మాదే గెలుపు

- మరో పదేళ్లు కాంగ్రెస్ దే
- మంత్రి వివేక్ వెంకటస్వామి
- చెన్నూర్‌లో మంత్రి ప్రచారం

ప్రతిపక్షం ప్రతినిధి, మంచిర్యాల, డిసెంబర్14: రాష్ట్రంలో మరో పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం ఖాయమని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో వందశాతం తాము బలపరుస్తున్న అభ్యర్థులే విజయం సాదిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో శనివారం కాంగ్రెస్‌పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల కోసం పలు పంచాయతీల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులతో కలిసి ఇంటింటికి వెళ్తూ గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు రెండు సంవత్సరాల ప్రజాపాలనకు గల తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మొదటి విడుత పంచాయతీ ఎన్నికల్లో 2వేలకు పైగా పంచాయతీలు గెలవడం అంటే మామూలు విషయంకాదని అన్నారు. మూడు విడతల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకపక్షంగా తమ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులే విజయం సాధిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ నియమితులైన తరువాత వచ్చిన ఎన్నికల్లోల ఆ పార్టీ బొక్క బోర్లపడిందని, కారు షెడ్డుకే పరిమితమైందన్నారు. ఆపార్టీకి పూర్తిగా ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని తెలిపారు. పైకి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మేక పోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని, తమ ప్రభుత్వాన్ని పదే పదే విమర్శిస్తూ పబ్బం గడుపుకోవడానికే ప్రయత్నాలు చేస్తున్నాడని, ఆయన విమర్శలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని తెలిపారు. ప్రస్తుం కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న అరోపణలకు ఏమి చేయాలో తెలియక తలపట్టుకుంటూ కేటీఆర్, హరీశ్‌రావులు తప్పించుకు తిరుగుతున్నారన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో 102 పంచాయతీలో 95 పంచాయతీలు గెలువబోతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, ఆయాగ్రామాల ఇంచార్జీలు ప్రభాకర్, దుర్గం నరేశ్, గుడ్ల రమేశ్, ఎండీ ఇసాక్, ఏడుకోళ్ల పవన్, రామిరెడ్డి, బండి సదానందంయాదవ్, పార్వతి విజయ, మహంకాళి శ్రీనివాస్ పాల్గొన్నారు.



రంగారెడ్డిలో ప్రశాంతంగా రెండో దశ పోలింగ్

- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రతిపక్షం, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్14: గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత పోలింగ్ను సజావుగా ప్రశాంత వాతావరణంలో ముగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లాలో రెండవ విడుతలో 7 మండలాలో కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, ముడిమ్యాల, పొత్ గల్, షాబాద్, సర్దార్ నగర్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఓటర్ జాబితా ప్రకారం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరిని అనుమతించకూడదనీ, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు. ముందు వార్డు సభ్యులకు సంబంధించిన ఓట్లు లెక్కించిన తదుపరి సర్పంచ్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతం, తదితరులు ఉన్నారు.

రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర

మొదటిపేజీ తరువాయి

కూడా భాగస్వాములవుతున్నారని తెలిపారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలాన్ని అమలు చేసేందుకు నరేంద్ర మోడీ, అమిత్ షా కేంద్రంలో తమకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని పేర్కొన్నారు. బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు.

రాహుల్ పోరాటానికి తెలంగాణ తోడు

రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉందని సీఎం తలెఇపారు. అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం, రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో మరో మారు దొగచాటుగా అధికారంలోకి రావాలన్న ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేడ్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని రేవంత్ కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

జాతి ప్రజల కోసం నిలబడి

ఇప్పుడు రాహుల్, మల్లిఖార్జున ఖర్గే ఈ జాతి ప్రజల కోసం నిలబడి మోడీ, అమిత్‌షాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని సీఎం వివరించారురు. 'ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలన్ని ఓడించేందుకు రామ్‌లీలా మైదానంలో మనం ఇక్కడికి ఒకటిగా చేరాం. అక్కా, తమ్ముళ్లారా ఇది పోటీ కాదు. ఇది కాంగ్రెస్ సమస్య కాదు. ఈ సమస్య దేశానిది. దేశంలో పేదలది, దళితులది, ఆదివాసీ, మైనార్టీలది. ఈ సమస్య కోసం రాహుల్ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారని' సీఎం తెలిపారు. అందుకే రాహుల్‌కు మరింత బలాన్ని ఇచ్చి ఆయనకు అండగా నిలబడాలని కోరారు. ఈ యుద్ధంలో రాహుల్‌గాంధీని దేశం గెలిపించాలని, లేకుంటే పేదల ఓటు హక్కును వారు లాక్కుంటారంటూ హెచ్చరించారు. 'ఆ తర్వాత ఆధార్ కార్డ్ తొలగిస్తారు.



రేషన్ కార్డు తీసేస్తారు. భూములు, ఆస్తులను లాక్కుంటారు. ఆదివాసీలు సర్వం కోల్పోతారు. అందుకే మనమందరూ ఒక్కటై రాహుల్‌జీకి మద్దతుగా సైన్యంగా మారి మోడీకి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. తెలంగాణ తరపున మేము ఇక్కడికి వచ్చాము. మీరు మాతో పోరాడేందుకు సిద్ధమా?' అంటూ రేవంత్ రెడ్డి ప్రజలను ప్రశ్నించారు.

రెండో దశ సమాప్తం

మొదటిపేజీ తరువాయి

మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని చల్లబర్చారు. చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి అనే వ్యక్తి సింగపూర్ నుంచి వచ్చి ఓటేశారు. సిద్దిపేట జిల్లా పోతారంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొప్పాపూర్‌లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు దంపతులు ఓటు వేశారు. భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తన స్వగ్రామం ఝరాసంఘంలో తోటి గ్రామస్థులతో కలిసి లైన్‌లో నిలబడి ఓటు వేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తన స్వగ్రామం కొరివిపల్లి ఓటు వేశారు. సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

.. అనే నేను సర్పంచిగా

మొదటిపేజీ తరువాయి

ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించి ప్రమాణస్వీకారం చేయించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని.. పంచాయతీ కార్యదర్శులతో ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ సంచాలకురాలు సృజన ఉత్తర్వుల్లో సూచించారు. రాష్ట్రంలో ఈ నెల 11న మొదటి దశ ఎన్నికలు పూర్తి కాగా.. ఆదివారం రెండో దశ పూర్తయ్యింది. 17న మూడో దశ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఒకే రోజు 12,700 గ్రామ పంచాయతీలలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గం చే ప్రమాణ స్వీకారం చేయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ ప్రభుత్వం కోరనుంది.

కేసీఆర్‌కు వెన్నుపోటు ఖాయం

మొదటిపేజీ తరువాయి

తాను వెళ్లే ప్రసక్తే లేదని, అది కేవలం ప్రచారం మాత్రమేనన్నారు. టీపీసీసీ అధ్యక్ష పదవితో చాలా సంతోషంగా ఉన్నానన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి గురించి సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారని, భవిష్యత్తులో హైదరాబాద్‌తో ఎవరూ పోటీ పడలేని విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు, తమ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

నెలలోగా పెండింగ్ పదవులు భర్తీ

'మా ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్యుత్‌తో గ్రామాల్లోని ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఒక నెలలోపు పెండింగులో ఉన్న పదవులు అన్నీ భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇతర రాష్ట్రాల కన్నా హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణం ఉందని, అనేక మంది హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారని అన్నారు. ఫోర్త్ సీటు ఏర్పాటుతో ఇంకా నగరంలో అభివృద్ధి జరుగుతోందని, భాగ్యనగర అభివృద్ధిని ఎవరు ఆపలేరని వివరించారు. వచ్చే ఏ ఎన్నికలలోనైనా కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుంది. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలకు ఆయన అభినందనలు

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించిన ప్రజలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ ఫలితాలు తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పుకు సంకేతంగా నిలిచాయన్నారు. గ్రామీణ ఓటర్లు ప్రభుత్వ పాలనపై వ్యక్తం చేసిన విశ్వాసానికి ప్రతిబింబంగా నిలిచిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచార వ్యూహాలు రూపొందించి, అమలు చేయడం ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

'పరిషత్' ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్?


మొదటిపేజీ తరువాయి




వార్డు మెంబర్ ఎన్నికలు తొలి విడత ఈ నెల 11న, రెండో విడత 14న, మూడో విడత 17న పూర్తయ్యే అవకాశం ఉండటంతో, ఆ తర్వాత వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో పాటు సంబంధిత అధికార యంత్రాంగం ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.

ప్రధాన కారణం గణతంత్ర దినోత్సవం

ప్రభుత్వం ఈ ఎన్నికలను వేగవంతం చేయడంపై ప్రధాన కారణంగా 2026 జనవరి 26 గణతంత్ర దినోత్సవం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ రోజున గ్రామ, మండల కేంద్రాలలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనాలనే ఉద్దేశంతోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు స్పీడ్ పెంచినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, ఎన్నికల కోడ్ అమలు వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు స్థానిక పాలనను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఈ ఎన్నికలను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా చూస్తే, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ నెలలోనే కీలక నిర్ణయం వెలువడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇక అధికారిక ప్రకటన వస్తే రాజకీయ పార్టీల్లో హడావుడి మరింత పెరగడం ఖాయం.





'మార్గదర్శి బి.ఎస్ రాములు' పుస్తకావిష్కరణ

- హాజరైన ప్రముఖ రచయితలు, కవులు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 14: తెలంగాణ భాష సంస్కృతిక శాఖ తెలంగాణ సాహిత్య అకాడమీ విశాల సాహిత్య అకాడమీ సౌజన్యంతో శనివారం రవీంద్ర భారతి మినీ హాల్ లో ఉదయము 11 గంటలకు ప్రారంభమైన ఈ సాహిత్య సభ అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగింది. సభకు బాలా చారి తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహించారు. 'నా అంతరంగ తరంగాలు' బిట్ల నారాయణ స్వీయ చరిత్ర, ఆయన జయంతి సందర్భంగా పునర్ ముద్రణ అయినా పుస్తకాన్ని కర్నాటి కర్నాటి మనోహర్ (ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు, వైస్ చైర్మన్ తెలంగాణ పద్మశాలి సంఘం) ఆవిష్కరించారు. 'మార్గదర్శి బి.ఎస్ రాములు' జీవిత ప్రస్థానం పుస్తక రచయిత కరీం, సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్ కుమార్ ఆవిష్కరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు రచించిన 'ఇస్సా ఇజ్జత్ హుకుమత్ (వాటా, ఆత్మగౌరవం, అధికారం) బి.ఎస్. రాములు ఆవిష్కరించారు. రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి, పుట్టా పాండురంగయ్య (అధ్యక్షులు పద్మశాలి ఇంజనీర్స్ విభాగం), గంజి శ్రీనివాస్, పున్న అంజయ్య, జైహింద్ గౌడ్, కత్తుల సుదర్శన్ (అధ్యక్షులు గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం), కల్లేపల్లి రాజునేత (ప్రధానకార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం), గుంటుక రూప, పోరండ్ల శారద ప్రభాకర్, కొండబత్తిని శ్రీనివాస్ (అధ్యక్షులు నాగోల్ పద్మశాలి సంఘం), హరిత్ రూడ, అవ్వారు వేణు, వడ్లకొండ జగదీశ్వర్, కేస నవీన్, భారత పృధ్విరాజ్, పాలాది రాకేష్, దుద్యాల పండరినాథ్, వడ్డేపల్లి అశోక్, బిట్ల నారాయణ గారి వారసులు, కర్నాటి మనోహర్ కుమారుడు యువనాయకుడు చంద్రకాంత్, వారి కుటుంబ సభ్యులు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర టెక్నలాజీస్ గడ్డం వెంకటేశ్వర్లు, చేనేత కవి రాపోలు జగన్ (జాతీయ అధికారప్రతినిధి ఏఐడబ్ల్యూఎఫ్ పాల్గొన్నారు.



పంచాయతీ ఎన్నికల రెండో విడత ఫలితాల్లోనూ అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే గెలిచారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సమష్టిగా కష్టపడ్డారు. గ్రామీణ ఓటర్లు ప్రభుత్వ పాలనపై నమ్మకం ఉంచారు. ఇది తమ పనితీరుకు నిదర్శనం. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా సర్కారు ముందుకు సాగుతోంది.

- పీసీసీ చీఫ్
మహేశ్ కుమార్ గౌడ్

రాష్ట్రీయం




మల్లన్న కల్యాణం కమణీయం

- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ
- వేడుకలను వీక్షించిన 30 వేల మంది భక్తులు
- స్వామి కల్యాణంతో జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- మల్లన్న నామస్మరణతో మార్మోగిన కల్యాణ వేదిక

ప్రతిపక్షం, కొమురవెల్లి, డిసెంబర్ 14: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి కల్యాణం వీరశైవ ఆగమ శాస్త్ర సాంప్రదాయం ప్రకారం కనులపండుగా, కమణీయంగా జరిగింది. ఆదివారం కొమురవెల్లిలో తోటబావి వద్ద మల్లన్న కల్యాణ మండపం మల్లికార్జునస్వామి నామస్మరణతో మారుమోగాయి. కొమురవెల్లిలో మల్లన్న కల్యాణంతో జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమైయ్యాయి. ప్రభుత్వం తరఫున మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్. కమిషనర్ హరీష్ స్వామివారికి బంగారు పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. వీరితో పాటు ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకుర మల్లారెడ్డి, జ్యోగిని శ్యామల, ఆలయ ఓగ్గు పూజారులు డోలు వాయిస్తూ ఊరేగింపుగా స్వామికి పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు సమర్పించారు.



-దృష్టి కుంభంతో స్వామి తొలి దర్శనం

కొమురెల్లి మల్లన్న కళ్యాణంలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున ఆలయ గర్భగుడిలో దృష్టి కుంభం నిర్వహించి స్వామి తొలి దర్శనం ప్రారంభించారు. వీరశైవ ఆగమ శాస్త్రం సాంప్రదాయ పీఠాధిపతులు 1008 మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ స్వామీజీ ఆధ్వర్యంలో మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు చేసి దండకాలు వేస్తూ అనంతరం దృష్టికుంభం పై గుమ్మడి కాయను బలిహరణ చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు తొలిదర్శనం చేసుకున్న అనంతరం భక్తులకు అనుమతి ఇచ్చారు. దృష్టి కుంభం అనంతరం మల్లికార్జున స్వామిని తొలిదర్శనం చేసుకుంటే ఏడాది పాటు స్వామివారి ఆశీస్సులు ఉంటాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

తోటబావి వద్ద కళ్యాణ వేడుకలు

అనంతరం ఆలయగర్భ గుడి నుంచి మల్లికార్జునస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగింపుగా కోళాటలతో వీరశైవ ఆగమ వేద పండితులు భజనలు చేస్తూ ఆలయ తోటబావి వద్ద కళ్యాణ మండపానికి చేర్చారు. 1008 మహా మండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ స్వామీజీ పర్యవేక్షణలో మల్లన్న కళ్యాణ వేడుకలను ప్రారంభించి కళ్యాణం నిర్వహించారు. వీరశైవ ఆగమ శాస్త్ర సాంప్రదాయం ప్రకారంగా మహదేవుని వంశస్తుల ఇండ్ల నుంచి మల్లికార్జున స్వామికి బలిజ మేడాలదేవి, గొల్లకేతమ్మ, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, పుస్తె మట్టెలు, ముత్యాల తలంబ్రాలు, ఓడిబియ్యంను పడిగన్నగారి, మహాదేవుని వంశస్తుల ఇండ్ల నుంచి కళ్యాణ మండపంకు చేర్చారు. కల్యాణ మండప వేదికలో వధువులు బలిజమేడాలదేవి, గొల్లకేతమ్మల తరుపున మహాదేవుని వంశస్తులైన వినయ్యం పతులు, వరుడు మల్లికార్జునస్వామి తరుపున పడిగన్నగారి వంశస్తులైన మల్లయ్య దంపతులు పెండ్లి పెద్దలుగా వ్యవహారించారు.

ఘనంగా మల్లన్న శకటోత్సవం

మల్లన్న కళ్యాణోత్సవంలో భాగంగా మల్లన్న రథాన్ని పద హారేడ్ల బండ్లతో మల్లన్నగుట్ట చుట్టూ తిప్పి శకట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మల్లన్న రథంను పూలతో, పండ్ల దండలతో అందంగా అలరించి ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్తల్లి మండలి చైర్మన్ నర్సింహ్మారెడ్డి, ధర్మకర్తల ఆధ్వర్యంలో రాత్రి 9 గంటలకు మల్లన్న రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లికార్జునస్వామి ఉత్సవ విగ్రహాలను రతంలో పెట్టి శకటోత్సవాన్ని ప్రారంభించారు. మల్లన్న శకటోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు, స్థానికులు భారీగా తరలివచ్చారు.



సిక్కుల సమస్యలు పరిష్కరిస్తాం

- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్

ప్రతిపక్షం, హైదరాబాద్, డిసెంబర్ 13: తెలంగాణలోని సిక్కు మైనారిటీ వర్గాల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హామీ ఇచ్చారు. క్రికెట్ ఉపమానాన్ని ఉపయోగిస్తూ, సిక్కు సమాజం ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న డిమాండ్లపై 'హ్యాట్రిక్' సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని అట్టాపూర్ సిక్ చావనియట్ ప్రాంతంలోగల గురునానక్ హై స్కూల్‌లో తెలంగాణ సిక్కు సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సాహిబ్‌జాదే షహీదత్ దివస్' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా TSS అధ్యక్షురాలు తేజ్దీప్ కౌర్ మెనన్ సిక్కు సమాజం ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ దినోత్సవం, పదవ సిక్కు గురువు గురు గోబింద్ సింగ్‌కు చెందిన ఇద్దరు చిన్న కుమారుల వీరమరణాన్ని స్మరించుకునేందుకు నిర్వహించబడింది. గత పదేళ్లకు పైగా సిక్కు మైనారిటీ వర్గం, సిక్కు సాంస్కృతిక కేంద్రం మరియు గురుద్వారా సాహిబ్ కోసం భూమి కేటాయింపు, సిక్కు విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, అలాగే ఇతర మతాలకు అందిస్తున్నట్లే తెలంగాణలోని 44 గురుద్వారాల్లో సేవలందిస్తున్న గ్రంథీలు, రాగీలకు గౌరవ వేతనం మంజూరు చేయాలనే డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతోంది. "మైనారిటీలకు సేవ చేయడానికే నేను మంత్రిగా ఉన్నాను. ప్రేమాభిమానాలను విస్తరించేలా అన్ని చర్యలు తీసుకుని వారి ఆశీస్సులు పొందుతాను," అని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేస్తూ, సిక్కు సమాజం పెండింగ్ డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాహిబ్‌జాదే షహీదత్ దివస్ అంశంపై నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం, కవితా పఠనం, చిత్రలేఖనం, స్కెచింగ్, కీర్తన్ గానం పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్నవారితో పాటు ఇతరుల కోసం ఆరోగ్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు.



సిద్దిపేట.. గులాబీ కోట

- స్థానిక సంస్థల్లోను గులాబీకే పట్టం కట్టిన ప్రజలు
- సిద్దిపేట నియోజకవర్గంలో చరిత్ర సృష్టించిన బీఆర్ఎస్
- 91 స్థానాల్లో 78 స్థానాలు బిఆర్ఎస్ కైవసం
- ఇప్పటికే నాలుగు గ్రామాలు ఏకగ్రీవం
- విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరబాద్, డిసెంబర్14: రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుపొంది చరిత్రను సృష్టించారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావుకు ఎవరు పోటీలేరని గ్రామీణ ప్రాంత ప్రజలు ఓట్ల రూపంలో నిరూపించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు, నంగునూరు, నారాయణరావు పేట మండలాల్లో సర్పంచ్‌కు 91 స్థానాలు ఉండగా ఇందులో 78 స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలువగా కాంగ్రెస్ 5 స్థానాల్లో, బిజెపి 2, ఇండిపెండెంట్ అభ్యర్థులు 6 స్థానాల్లో గెలుపొందారు. నూతనంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను హరీష్ రావు అభినందించారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి: హరీష్ రావు

ఎన్నికల్లో గెలవడం ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నూతనంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు సూచించారు. పదవి కాలంలో ఉన్నంతకాలం ప్రజలకు చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయన్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక స్థానాలు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

హరీష్ రావు, నేను రాజకీయ శత్రువులమే

- హరీష్ రాజకీయాలు వెనక నుంచి పొడిచే విధంగా ఉంటాయి
- రాజకీయాల్లో మా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది
- హరీష్ రావుపై కోపంతో కాంగ్రెస్‌లో చేరానన్న ప్రచారం తప్పు



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 14: హరీష్ రావుపై కోపంతోనే తాను బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరానని కవిత చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నానని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. తన పార్టీ మార్పునకు హరీష్‌రావుతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆదివారం గాంధీ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌లో చేరడం వల్లనే సంగారెడ్డికి ఐఐటీ, పటాన్‌చెరు నుంచి ఫోర్‌లైన్ హైవే వచ్చాయని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రాజకీయంగా హరీష్‌రావుతో తనకు సహజంగానే పోటీ ఉంటుందని అన్నారు. ఇది రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని, కానీ కవితకు తెలియకపోవడం విచారకరమన్నారు. హరీష్ రావు, తాను రాజకీయ శత్రువులమే అయినా పనిలో మాత్రం ఇద్దరం పని పురుగులమని చెప్పారు. హరీష్ రాజకీయాలు వెనక నుంచి పొడిచే విధంగా ఉంటే, తనది డైరెక్ట్ అటాక్ రాజకీయమని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో వ్యూహాలు సహజమని, కాంగ్రెస్ నుంచి తాను, బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు ఉమ్మడి మెదక్ జిల్లాలో కొట్లాడుతూనే ఉంటామని తెలిపారు. కవిత సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం పూర్తిగా తప్పని, తాను హరీష్ రావుపై కోపంతో కానీ, వ్యతిరేకతతో కానీ పార్టీ మారలేదని స్పష్టం చేశారు. హరీష్ రాజకీయాలు వేరు, తన రాజకీయాలు వేరని తేల్చిచెప్పారు. కవిత కేసీఆర్ కూతురు కావడంతో నాయకురాలయ్యిందని, తాను మాత్రం వ్యక్తిగతంగా ఎదిగిన వాడినని అన్నారు. తాను కాంగ్రెస్‌లో చేరడానికి కారణం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వెల్లడించారు. తన రాజకీయాలు నచ్చి వైఎస్ తన మిత్రుడు కుసుమ కుమార్ ద్వారా ఆహ్వానం పంపించారని తెలిపారు. ఐఐటీ, ఫోర్‌లైన్ హైవే ఇస్తానని వైఎస్ చెప్పడంతోనే కాంగ్రెస్‌లో చేరానని స్పష్టం చేశారు. ఐఐటీ కోసం 600 ఎకరాల భూమి ఉందా అని వైఎస్ అడిగారని, రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి భూములు తీసుకున్నామని చెప్పారు. భూములు కొనమన్నా తాను భూమి వద్దు, ఐఐటీ కావాలని మాత్రమే కోరానని తెలిపారు. ఆ తర్వాత కంది ప్రాంతంలో ఐఐటీ ప్రకటించారని గుర్తు చేశారు. కవితకు అప్పట్లో రాజకీయాలపై కనీస అవగాహన కూడా లేదని, తెలియని విషయాలపై ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు కూడా కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చినవారేనని, కాంగ్రెస్ ఒక సముద్రం లాంటిదని వ్యాఖ్యానించారు. సీఎం అవుతానని ఎవరు మాట్లాడినా తనకు సిగ్గుగా అనిపిస్తుందని, అలాంటి మాటలు చిరాకు తెప్పిస్తున్నాయని చెప్పారు. హరీష్ రావు, తాను ఇద్దరం పని పురుగులమేనని, అందుకే ఉమ్మడి జిల్లాలో రాజకీయంగా కనిపిస్తామని చెప్పారు.



19న బీఆర్ఎస్ ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 14 : బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఈ నెల 19న మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ ప్రకటించింది. ఈ సమావేశంలో కృష్ణా-గోదావరి జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిపై విస్తృతంగా చర్చ జరగనుంది. గోదావరి, కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొల్లగొడుతున్నా దాన్ని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులను కాపాడేందుకు మరో ప్రజా ఉద్యమం తప్పదని పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారని తెలిపింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీల నీటిని కేటాయిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద తలవంచడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని బీఆర్ఎస్ విమర్శించింది. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణతో పాటు సాగునీటి హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన ఉద్యమ రూపకల్పనపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు బీఆర్ఎస్ తెలిపింది.



అందెశ్రీని ప్రపంచానికి
పరిచయం చేసింది సమాచార శాఖనే

- రిటైర్డ్ సమాచారశాఖ కమిషనర్ ఫణికుమార్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 14 : ప్రజాకవి అందెశ్రీని ప్రపంచానికి పరిచయం చేసింది సమాచార శాఖనే అని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, సమాచార, పౌర సంబంధాల శాఖ పూర్వ స్పెషల్ కమిషనర్ ఫణి కుమార్ వెల్లడించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల (తెలంగాణ, ఏపీ) వార్షిక ఆత్మీయ సమ్మేళనం నేడు ఖైరతాబాద్లోని రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్లో నేడు జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, సమాచార శాఖ పూర్వ స్పెషల్ కమిషనర్ జీఎన్ ఫణికుమార్ ముఖ్య అతిధిగా హాజరుకాగా, రిటైర్డ్ డైరెక్టర్లు కిస్మత్ కుమార్, సుభాష్ గౌడ్, సత్యా రావు, శ్రీనివాస్, ప్రమోద్ రావు, విశ్రాంత అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ, ప్రముఖ కవిగా ఉన్నప్పటికీ 2001లో అందెశ్రీని ప్రపంచానికి తన పాటలను రాయించడం ద్వారా పరిచయం చేసింది సమాచార శాఖనే అని అన్నారు. 2001లో జరిగిన మహిళా జన్మ భూమి కార్యక్రమానికి తమ శాఖాపరమైన ఆహ్వానంపై ఎన్నో ఉత్తేజకరమైన పాటలు రాసారని, అయితే ఆ పాటల్లో తెలంగాణా కువ్యతిరేకంగా గానీ, కించపరుస్తూ రాయనని అందెశ్రీ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో సమాచార, పౌర సంబందాల శాఖ ఎంతో విశిష్టమైనదని, ఎంతటి క్లిష్టమైన మేఘా ఈవెంట్లను అతితక్కువ వ్యయంతో కష్టపడి, స్వచ్ఛందంగా పనిచేసి విజయవంతం చేసే అధికారులు, సిబ్బంది ఉండడం కేవలం ఈ శాఖలోనే సాధ్యం అని పేర్కొన్నారు. ఇంటలిజెన్స్ తో సమానంగా సమాచార శాఖ పనిచేస్తుందని స్పష్టంచేశారు. ఈసమావేశంలో 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న రిటైర్డ్ అధికారులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

హైదరాబాద్‌ను విస్మరించిన ప్రభుత్వం

- జాగృతి జనంబాటలో కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 14: హైదారాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల లోపాలు, ప్రజారవాణా దుస్థితి, మంచినీటి సమస్యలు, క్రైమ్, డ్రగ్స్ పెరుగుదలపై ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండి పడ్డారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను పక్కనపెట్టి సింగరేణి నిధులతో ఫుట్ బాల్ మ్యాచ్‌కు రూ.10 కోట్లు ఖర్చు చేశారని ఆరోపిస్తూ, ఆ మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీ ఫండ్ నుంచి తిరిగి చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ జిల్లాలో ఐదో రోజు విస్తృతంగా పర్యటించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎంఎస్ మక్తా, నాంపల్లి, బషీర్‌బాగ్, గోషామహల్, మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆమె ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన కవిత ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ చిక్కడపల్లి లైబ్రరీకి వెళ్లకుండా మ్యాచ్ చూసేందుకు స్టేడియానికి రావడం విద్యార్థుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని



అన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా రాజుల మాదిరిగా వచ్చి వెళ్లారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇదే విధంగా ఖర్చు చేసి ఉంటే అప్పుడూ సమాధానం చెప్పాల్సిందేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని కవిత అన్నారు. ఒకే పార్టీ గెలిచే విధంగా డివిజన్లను విభజించారని ప్రజలు ఆరోపిస్తున్నారని పేర్కొన్న ఆమె, ఏ ప్రాతిపదికన ఈ డివిజన్లను డివైడ్ చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ సిటీ, న్యూ సిటీ, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధుల సంఖ్యను గణనీయంగా తగ్గించి లోకలైజ్డ్ పాలనను సెంట్రలైజ్డ్ చేశారని, ఇది ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారిందన్నారు. బాలసుబ్రమణ్యం విగ్రహం విషయంలో తాను తెలంగాణ వాదుల పక్షానే ఉంటానని స్పష్టం చేసిన కవిత, రవీంద్రభారతిలో తెలంగాణ జానపద కళాకారుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సినీ కళాకారుల విగ్రహాలకు వ్యతిరేకం కాదని, కానీ వాటికి ఇతర ప్రాంతాలను ఎంపిక చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజారవాణా వ్యవస్థ పూర్తిగా క్షీణించిందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు 7,500 బస్సులు ఉంటే ప్రస్తుతం వాటిని 3,500కు తగ్గించారని, దీని వల్ల వ్యక్తిగత వాహనాల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువచ్చి ప్రైవేట్ వారికి అప్పగించడం ద్వారా ఆర్టీసీని ప్రైవేటీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఓల్డ్ సిటీలో గతంలో చిన్న గల్లీలకు వెళ్లిన సెట్విన్ బస్సులు ఇప్పుడు పెద్ద రోడ్లకే రాకుండా పోయాయని, వికలాంగులకు కూడా బస్సుల్లో సరైన సౌకర్యాలు లేవని అన్నారు. హైదరాబాద్‌లో వీధి కుక్కల సమస్య తీవ్రంగా పెరిగిందని తెలిపారు. డ్రగ్స్ సమస్యపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కవిత ఆరోపించారు. లంగర్ హౌస్‌లోని బాపు ఘాట్ డ్రగ్స్ అడ్డాగా మారిందన్నారు. మెహదీపట్నం రైతు బజార్‌ను సందర్శించిన కవిత, రైతులకు కనీస వసతులు కూడా లేవని విమర్శించారు. హైదరాబాద్‌కు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీలు ఇవ్వాల్సిందేనని కవిత స్పష్టం చేశారు.



ఏపీబీసీఎల్ ద్వారా నాన్ కన్వర్టబుల్ బాండ్లను గతంలో విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు వాటినే ఎలా జారీ చేస్తున్నారు. 18 నెలల్లో ₹2.66 లక్షల కోట్లు అప్ప చేశారు. ఉద్యోగులకు జీతాలూ సరిగా ఇవ్వడం లేదు. తెచ్చిన అప్పంతా ఏమౌతోంది?'. లెక్కలు బయటపెట్టాలి. ఎక్సైజ్ డ్యూటీ, మార్జిన్ ఆదాయాన్ని కూడా ఎస్క్రో అకౌంట్‌కు లింకు చేస్తున్నారు.


-వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్

బహుళ

సంప్రదాయం

నలుగురిలోకి తమిళం! మన తెలుగు ఎక్కడ?

తమిళులు వారి ప్రాచీన సాహిత్యాన్ని వివిధభాషలలోకి అనువదించి అంతర్జాతీయ పాఠకులకు అందిస్తుంటే, మనవాళ్ళు 'వచ్చే నెల ఏ అంశం మీద సమావేశం పెడదాం?' అని చర్చిస్తుంటారు. తమిళ సెంటర్ పనితీరు 'రాకెట్' వేగంతో పరుగెడితే మనం ఎక్కడున్నామో బయటి ప్రపంచానికి తెలీదు. వారు పుస్తకాలను ప్రచురిస్తుంటే, మనం ఇటు 'కాలయాపన' చేస్తున్నాం. వారు 'ప్రపంచానికి' చెబుతుంటే, మనం 'గోడలకు' చెప్పుకుంటున్నాం. నిజంగా చెప్పాలంటే, మన సంస్థ ఒక 'రహస్య గూఢచారి సంస్థ'లా పనిచేస్తోంది. అంతర్జాలంలో వారి సమాచారం ఏమీ ఉండదు. తమిళులు ఢిల్లీలో చేసిన 'సాహిత్య యాత్ర'ను ఒక ప్రేరణగా తీసుకోవాలి.



ప్రొ. వెంకట రామయ్య గంపా
9958607789

భాష అనేది భావ వ్యక్తీకరణ సాధనం మాత్రమే కాదు, అది ఒక జాతి అస్తిత్వ పతాకం. కానీ, ఆ పతాకాన్ని మనం ఎగరేస్తున్నామా? ఢిల్లీలో జరిగిన తమిళ సాహిత్య సదస్సును గమనించినప్పుడు, మన తెలుగు వారి స్తబ్దత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఈ అంతరాన్ని అర్థం చేసుకోవడానికి ఒక చిన్న పరిశీలన అవసరం. ఒక జాతి మనుగడ కేవలం దాని భౌగోళిక సరిహద్దుల మీదో, ఆర్థిక వనరుల మీదో ఆధారపడి ఉండదు. ఆ జాతి తన భాషను, సంస్కృతిని, విజ్ఞానాన్ని ఇతరులకు ఎంత సమర్థవంతంగా పంచగలుగుతుందనే అంశంపైనే దాని అంతర్జాతీయ గుర్తింపు ఆధారపడి ఉంటుంది. దీనినే ఆధునిక పరిభాషలో 'సాఫ్ట్ పవర్' అంటారు. 2925 డిసెంబర్ 4, 5, 6 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక కార్యశాల, తెలుగు భాషకు ఒక పాఠంగా మారుతుందనిపించింది. చెన్నైకి చెందిన 'సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్' (సీఐసీటీ), ప్రతిష్ఠాత్మక ఢిల్లీ విశ్వవిద్యాలయపు 'భారతీయ భాషలు, సాహిత్య అధ్యయన శాఖ' సంయుక్తంగా నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ కార్యశాల ఒక సాహిత్య సమావేశం మాత్రమే కాదు, అది తమిళ భాష తన ప్రాచీనతను ఆధునిక ప్రపంచానికి చాటిచెప్పిన ఒక వ్యూహాత్మక సాంస్కృతిక విజయం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, తమిళులు తమ భాషను ఎలా విశ్వవ్యాప్తం చేస్తున్నారో, మనం ఎక్కడ వెనుకబడిపోయామో తులనాత్మక పరిశీలన చేయడమే ఈ చిరు ప్రయత్నం.

ఢిల్లీ వేదిక ఉత్తమ వ్యూహాత్మక ఎంపిక

సాధారణంగా ప్రాంతీయ భాషా సదస్సులు ఆయా రాష్ట్రాలకే పరిమితం కావడం మనం చూస్తుంటాం. కానీ, సీఐసీటీ తన కార్యక్షేత్రంగా ఢిల్లీని ఎంచుకోవడం వెనుక ఒక బలమైన సాంస్కృతిక స్పృహ ఉంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని 'భారతీయ భాషలు, సాహిత్య అధ్యయన శాఖ'లో జరిగిన ఈ మేధోమథనం, వివిధ భాషల విద్యావేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం ద్వారా, తమిళ సాహిత్యం తమిళుల సొత్తు మాత్రమే కాదు, అది భారతీయ విజ్ఞాన సర్వస్వంలో భాగమని నిరూపించింది. ఇది ఇతర భాషా సంస్థలకు ఒక మేలుకొలుపు. 'తెలుగు భాషకు వెయ్యేళ్ల లిఖిత చరిత్ర ఉంది, రెండు వేల యేండ్ల మౌఖిక చరిత్ర కూడా ఉంది. నాటి రాజరాజనరేంద్రుడి ఆస్థానం నుండి, శ్రీకృష్ణదేవరాయల భువనవిజయం వరకు మన సాహితీ వైభవం దేదీప్యమానం అని, మన భాష గొప్పదని' మనలో మనం చెప్పుకోవడం వేరు, అది ఇతరుల చేత, ముఖ్యంగా భిన్న సంస్కృతుల వారి చేత గుర్తింపు పొందేలా చేయడం వేరు. ఈ విషయంలో తమిళులు చూపిన చొరవ అభినందనీయం. కాగా, ఈ కార్యశాల ప్రధాన ఇతివృత్తం అత్యంత ఆసక్తికరం. 12వ శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత కవయిత్రి అవ్వైయార్ రచించిన 'ఆత్తిచూడి' అనే నీతినిధుల సంకలనాన్ని ఎంచుకోవడం వెనుక గొప్ప దూరదృష్టి కనిపిస్తుంది. ఇది వేల పద్యాలున్న బృహద్గ్రంథం కాదు, 109 చిన్న చిన్న నీతి వాక్యాల సమాహారం. 'అరమ్ సెయ విరుంబు' (ధర్మం చేయుట యందు కోరిక కలిగి ఉండు), 'ఆరువదు సినమ్' (కోపమును అణచుకో) వంటి సూత్రాలు ఏ మతానికో, ప్రాంతానికో పరిమితమైనవి కావు. అవి విశ్వజనీనమైనవి. ఈ చిన్న పుస్తకాన్ని ఒకేసారి వివిధ భాషలలోకి అనువదించే బృహత్తర బాధ్యతను సీఐసీటీ తలకెత్తుకుంది. ఇందులో భారత రాజ్యాంగం గుర్తించిన భాషలతో పాటు, ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషలు, అనేక గిరిజన, మైనారిటీ భాషలు ఉండటం గమనార్హం.

శాస్త్రీయ దృక్పథం

కేవలం మూడు రోజులలో, 109 వాక్యాలను 60 భాషలలోకి అనువదించడం, సరిచూడటం, ప్రచురణకు సిద్ధం చేయడం అనేది సాధారణ విషయం కాదు. దీనికి అకడమిక్ డిసిప్లిన్, పకడ్బందీ ప్రణాళిక అవసరం. ఒక పదం మూలార్థం చెడిపోకుండా, లక్ష్య భాషలోని సాంస్కృతిక నేపథ్యానికి అన్వయించేలా అనువాదం సాగాలి. అక్కడ జరిగిన చర్చలు, నిపుణుల సూచనలు, సలహాలు అనువాద సమస్యల పరిష్కార దిశగా సాగాయి. ఈ 60 పుస్తకాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలకు, విశ్వవిద్యాలయాలకు వెళ్తాయి. ఒక స్పానిష్ పాఠకుడో, ఒక జర్మన్ విద్యార్థో '12వ శతాబ్దంలోనే తమిళంలో ఇంతటి నైతిక పరిపక్వత ఉందా!' అని ఆశ్చర్యపోయేలా చేయడం ద్వారా, తమిళ ప్రాచీనతను మరోసారి అంతర్జాతీయ వేదికపై నిలిపినట్లవుతుంది. సీఐసీటీ వ్యవస్థాగత నిర్మాణం అధ్యయనం: మనం కేవలం ఈ ఒక్క సంఘటనను చూసి ఆశ్చర్యపోతే సరిపోదు. దీని వెనుక ఉన్న వ్యవస్థాగత నిర్మాణాన్ని అర్థం చేసుకోవాలి. 'సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్' వెబ్‌సైట్‌ను కానీ, వారి నివేదికలను కానీ పరిశీలిస్తే కొన్ని ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వస్తాయి.

డిజిటల్ ఆర్కైవ్స్

జాలగూడు (వెబ్‌సైట్)లో వారి సంస్థ సమాచారం మొత్తం ఉంటుంది. 'సంఘ' సాహిత్యం నుండి ఇతర ముఖ్య తమిళ రచనల వరకు అన్నీ డిజిటల్ రూపంలో అందుబాటులో ఉన్నాయి. పరిశోధకులకు అవసరమైన ప్రాథమిక వనరులు జాలగూడులో లభిస్తాయి. నిధుల వినియోగం: కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కేవలం జీతభత్యాలకో, భవనానికో పరిమితం చేయకుండా, ఇటువంటి సృజనాత్మక ప్రాజెక్టుల వైపుకు మళ్ళించడం వారి విజయ రహస్యం. 'తిరుక్కురల్'ను ఇప్పటికే ప్రపంచంలోని దాదాపు అన్ని ప్రధాన భాషల్లోకి అనువదించారు. ఇప్పుడు 'ఆత్తిచూడి' వంతు. వారు కేవలం తమిళనాడుకే పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో విజయం సాధించారు. తెలుగు కేంద్రం ఒక ఆత్మవిమర్శ: ఇక్కడే మనసును కలిచివేసే ప్రశ్న ఉదయిస్తుంది. తమిళ సోదరులు ఢిల్లీ నడిబొడ్డున తమ భాషా వైభవాన్ని చాటుతుంటే, మన తెలుగు భాష పరిస్థితి ఏమిటి? మనకు కూడా 2008లోనే 'ప్రాచీన భాష' హోదా లభించింది. మనకు కూడా ఒక 'క్లాసికల్ తెలుగు సంస్థ' ఉంది. కానీ, జాతీయ స్థాయిలో దాని ప్రభావం ఎంత?

తెలుగు సంస్థ నిర్వహించే కార్యక్రమాలు

మన తెలుగు సంస్థ నిర్వహించే కార్యక్రమాలు ఎలా ఉంటాయంటే, చూడటానికి బాగున్న ఒక మంచి సమావేశ మందిరం, కొంతమంది 'ఆస్థాన పండితులు. ఈ పండితుల జాబితా ఎప్పుడూ ఒకేలా ఉంటుంది (మ్యూజికల్ చైర్స్ ఆటలాగా, వాళ్లే తిప్పి తిప్పి కూర్చుంటారు). సదస్సు అంశాలు 'కవి సమ్మేళనం' 'సాహిత్యం సమాలోచన' 'సాహిత్యం సమాజం' 'తెలుగు భాష'. ఇలా ఏమాత్రం కొత్తదనం లేని అంశాలు, ఎత్తిపోతల పథకాలను ఎంచుకుంటారు. ఉదయం టిఫిన్, పగలు భోజనం, సాయంత్రం టీ బిస్కెట్లు. మధ్యలో ఒకరినొకరు 'మీరు మహాకవి' అంటే 'కాదు, మీరే యుగకర్త' అని పొగుడుకుంటూ, శాలువాలు కప్పుకుంటూ, ఫోటోలు దిగడంతో సభ ముగుస్తుంది. మరుసటి రోజు పత్రికలో ఒక చిన్న వార్త. ఆ సదస్సుతో భాషకు, సాహిత్యానికి, లేదా సమాజానికి ఒరిగిన ప్రయోజనం ఏమిటి? తమిళులు వారి ప్రాచీన సాహిత్యాన్ని వివిధభాషలలోకి అనువదించి అంతర్జాతీయ పాఠకులకు అందిస్తుంటే, మనవాళ్ళు 'వచ్చే నెల ఏ అంశం మీద సమావేశం పెడదాం?' అని చర్చిస్తుంటారు. తమిళ సెంటర్ పనితీరు 'రాకెట్' వేగంతో పరుగెడితే మనం ఎక్కడున్నామో బయటి ప్రపంచానికి తెలీదు. వారు పుస్తకాలను ప్రచురిస్తుంటే, మనం 'కాలయాపన' చేస్తున్నాం. వారు 'ప్రపంచానికి' చెబుతుంటే, మనం 'గోడలకు' చెప్పుకుంటున్నాం. నిజంగా చెప్పాలంటే, మన సంస్థ 'రహస్య గూఢచారి సంస్థ'లా పనిచేస్తోంది. అంతర్జాలంలో వారి సమాచారం ఏమీ ఉండదు. ఇటు తమిళులు ఢిల్లీలో చేసిన 'సాహిత్య యాత్ర'ను ఒక ప్రేరణగా తీసుకోవాలి. మన కవుల రచనలను ప్రపంచ వేదికపై నిలబెట్టాలి. అంతర్జాతీయ యవనికపై తెలుగు జెండా ఎగరడమంటే నాయకుల ప్రసంగాలలోనే కాదు, పారిస్ లైబ్రరీలోనో, లండన్ బుక్ స్టోర్ లోనో మన 'ప్రాచీన తెలుగు రచనల' అనువాదం కనిపించినప్పుడు, జర్మన్ విద్యార్థి మన 'పోతన'ను చదివి తల ఊపినప్పుడు, అప్పుడు నిజమైన తెలుగు వెలుగు ప్రసరించినట్లు. ఆ రోజు త్వరలోనే రావాలని, వస్తుందా?!

(వ్యాస రచయిత భారతీయ భాషల అధ్యయన సంస్థలో ప్రొఫెసర్, న్యూఢిల్లీ)


మన మహనీయులు

ఉక్కుమనిషి 'సర్దార్' వల్లభ్ భాయ్ పటేల్



రామకిష్టయ్య సంగనభట్ల
9440595494

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ పేరు వినగానే దేశ స్వాతంత్ర్యం అనంతరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజలంతా కీర్తించిన ఆయనను సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల నజరానా

1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. భారతదేశంలో కలిసేందుకు విముఖంగా ఉన్న, విభేదిస్తున్న పలు రాష్ట్రాలను ఒప్పించి, ఏకం చేసి భారతదేశంలో ఐక్యం చేసిన నేపథ్యంలో ఆయన్ను భారత దేశ ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కూడా పిలుస్తుంటారు. పటేల్ నాలుగేండ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్లు శ్రమించి తగిన ధనాన్ని సంపాదించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యా సంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల నజరానా పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. ఒకరోజు గాంధీజీ పటేల్ ను కలిసి జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అదే యేడాది గాంధీజీ అధ్యక్షత వహించిన గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, సరైన అనుచరుడు, కార్యదీక్షా పరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1932లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉపయోగపడింది.

వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ

గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలందించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. తర్వాత అందరికీ తెలిసింది ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ 'కుళ్లిన అవయవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పోవడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా... 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపు నిచ్చారు. కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికల లో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు.

కేంద్ర హోమ్ మంత్రిగా, ఉప ప్రధానిగా

భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా కృపలానీని నెహ్రూ సమర్థించగా, పురుషోత్తమ్ దాస్ టాండన్ ను పటేల్ గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది. పటేల్ ఖ్యాతిని అంతర్జాతీయంగా చిరస్థాయిగా నిలపాలని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ పటేల్ విగ్రహం సర్దార్ సరోవర్ డ్యాంకు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించారు. 2018 అక్టోబర్ 31వ తేదీన జాతికి అంకితం చేశారు. పటేల్ ఐక్యత స్మారక చిహ్నం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం కావడం భారతీయులకు గర్వకారణం.

(నేడు 'సర్దార్' వల్లభ్ భాయ్ పటేల్ వర్ధంతి

(వ్యాస రచయిత సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్)

కవిత

ఓటు వేయు సోదరా!(పాట)

ఓటు వేయు సోదరా ఓటు వేయరా
దేశ పౌరునిగా తెలిసి నడవరా

ప్రత్యక్ష లాభాన్ని చూడబోకురా
పరిపాలనా సౌలభ్యం కోరు సోదరా
ఊరికి దూరమని ఊరుకోకు రా
దుష్టుల పరిపాలనా కోరుకోకు రా |ఓటు|

ఆడ మగా తేడా లేదు ఓటు దగ్గరా
అందరూ సమానమని చాటు సోదరీ
సెలవులంటు షికారు పోబోకురా
ఎండలంటు ఏసీల ఉండబోకురా |ఓటు|

పనీ పాటలంటూ నీవు బొంక బోకు రా
ఒక గంట వచ్చి నీవు ఓటు వేయరా
సచ్చినోడు వేయలేడు గదరా ఓటు
బతికున్నా వేయకుంటే గలుగుర చేటు |ఓటు|

ఊరులోని జనమంతా కనబడు గదరా
మంచి చెడ్డ మాట్లాడితే మనసు నిండురా
నీ ఏలుకింకు లేకపోతే ఎల్తే గదరా
ఏలటోళ్ల కోరుకునే అవకాశం నీది రా |ఓటు|

ఓటు వేయకుంటే నీవు ప్రశ్నించలేవురా
ఓటు వేయకుంటే నీది బానిస బతుకు రా
ఐదేండ్లపాటు నీకు ఆపద రాకుండా
ఆలోచించి వేయరా ఆత్మల నిండా |ఓటు|



పిన్నింటి మహేంద్రా రెడ్డి, సిద్దిపేట
9441732792.

భావి భారత పౌరులు

ఏ అమావాస్యలో పుట్టారో కానీ
అడుగు అడుగున అవమానలే
పలకా బలపం పట్టే మా చిట్టి సేతులకు
అడుగు అడుగున కష్టాలే
కొందరికి కన్నవారు వుండి
కొందరికి ఎవరూ లేక
పనికి బానిస అయి
మసివారిన మోములో
మోదమంటే ఎరగనివారు
బడికి వెళ్లాల్సిన వయస్సులో
భుజాన సంచి వేసుకుని
కాగితాలు ఏరుకుంటున్నారు
తల్లిదండ్రులతో హోటల్ లో
సంతోషంగా విందు ఆరగించు వయస్సులో
కప్పు సాసర్లు కడుగుతున్నారు
చీవాట్లు చీదరింపులు
దెబ్బలు వారికి ఇచ్చే సత్కారములు
తిని పడేసిన ఎంగిలి మెతుకులు
వారి విందు బోజనాలు
ఈ పాపం కన్నవారిది
ఈ శాపం మన అందరిది
రాయిని చులకన చేస్తే
తట్టు తాకి కింద పడుతాము
రాయిని సరిఅయిన మార్గంలో పెడితే
గొప్ప శిల్పంగా మారుతుంది
బాల కార్మికులను చులకన చేస్తే
గ్యాంగ్ లీడర్ అవుతారు
బాలకార్మికులను అక్కునచేర్చుకుంటే
దేశానికే దిక్సూచి అవుతారు
బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం
బంగరు భవితకు బాటలు వేద్దాం
బాలలకు మంచిరోజులు రావాలని కోరుతూ

-మంజుల పత్తిపాటి
యాదాద్రి భువనగిరి జిల్లా
9347042218



సాహిత్యం

హృదయాలను తడిమిన 'ఎడారి వసంతం'



ముక్కెర సంపత్ కుమార్
99596 18206

అంతరించిపోతున్న మానవతా విలువలను ఈ నవలలో ఎత్తిచూపుతూ, వాటి పునరుద్ధరణకు మనుషులుగా మనం చేయవలసిన కర్తవ్యాన్ని ప్రబోధించారు. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుత సామాజిక రుగ్మతలను, అరాచకాలను కళ్ళకు కట్టినట్టు చూపుతూ పరిష్కారాలను కూడా ఇందులో సూచించారు. మానవ జీవన మనుగడలో ఉన్నతంగా జీవించేందుకు కావలసిన ప్రాథమిక బాధ్యతలను సున్నితంగా స్పృశించారు. అలా అలా 30 వారాలపాటు కథను రక్తి కట్టించారు. అందుకే ఈ గొలుసు కథను రాసిన రచయిత/త్రులు అందరికీ పేరుపేరునా అభినందనలు. ఈ సీరియల్ కోసం మంచి ఆరంభంతో శ్రీకారం చుట్టి 30 వారాల పాటు కొనసాగేలా సహకరించిన ప్రముఖ రచయిత్రి, 'కవి పబ్లికేషన్' అధినేత్రి కవిత బేతి గారికి ధన్యవాదాలు.

'ప్రతిపక్షం' దినపత్రికలో 30 వారాలపాటు ధారావాహికగా ప్రచురించబడిన ఎడారి వసంతం (గొలుసు కథ) ఎంతో ఆసక్తికరంగా సాగుతూ పాఠకుల హృదయాలను తడిమింది. ప్రచురించిన ఎడిటర్ గారికి హృదయపూర్వక నమస్కారాలు. 30 వారాలపాటు ఆసక్తికరంగా చదువుతూ, ఆదరించిన పాఠకులకు కృతజ్ఞతలు. గొలుసు కథ రాయడం అంటే ఎంత కష్టమైనా పనో మీ అందరికీ తెలుసు. చెయ్యి తిరిగిన రచయితలకి సీరియల్ రాయడం అంత కష్టమేమీ కాదు. కానీ, ఒకవారం ఒక ఎపిసోడ్ ఒకరురాసి వదిలిపెడితే, మరొకవారం దాని ప్రాధాన్యత, మూలకథ చెడకుండా మరొకరు యథావిధిగా కొనసాగించడం కత్తి మీద సాము లాంటిదే. కానీ, ఈ ఎడారి వసంతంలో రాసిన ప్రతి ఒక్కరూ తమ ఎపిసోడ్ను ఎంతో ఆసక్తికరంగా, అద్భుతంగా మలచి ఆదర్శంగా నిలిచారు. అందరి మన్ననలు అందుకున్నారు. అలా వీరందరి శ్రమతో ఎడారి వసంతం ప్రతివారం ఎంతో ఉత్కంఠభరితంగా కొనసాగింది. ఈ 30 ఎపిసోడ్స్ రాసిన వాళ్లలో కొద్దిమంది మాత్రమే గతంలో కథలు, నవలలు, సీరియల్స్ రాసిన అనుభవజ్ఞులు ఉన్నారు. చాలామంది మొట్టమొదటిసారిగా గొలుసు కథలో పాల్గొన్న కొత్తవాళ్లే ఎక్కువమంది ఉన్నారు.





వీళ్ళందరూ 'ఎడారి వసంతం' పేరులోని ప్రాధాన్యత ఏమాత్రం విస్మరించకుండా ఎంతో హుందాగా, ఉన్నతంగా రాసి, ఎవరికి వారే శభాష్ అనిపించుకున్నారు.

మనుషులుగా మనం చేయవలసిన

అంతరించిపోతున్న మానవతా విలువలను ఈ నవలలో ఎత్తిచూపుతూ, వాటి పునరుద్ధరణకు మనుషులుగా మనం చేయవలసిన కర్తవ్యాన్ని ప్రబోధించారు. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుత సామాజిక రుగ్మతలను, అరాచకాలను కళ్ళకు కట్టినట్టు చూపుతూ పరిష్కారాలను కూడా ఇందులో సూచించారు. మానవ జీవన మనుగడలో ఉన్నతంగా జీవించేందుకు కావలసిన ప్రాథమిక బాధ్యతలను సున్నితంగా స్పృశించారు. అలా అలా 30 వారాలపాటు కథను రక్తి కట్టించారు. అందుకే ఈ గొలుసు కథను రాసిన రచయిత/త్రులు అందరికీ పేరుపేరునా అభినందనలు. ఈ సీరియల్ కోసం మంచి ఆరంభంతో శ్రీకారం చుట్టి 30 వారాల పాటు కొనసాగేలా సహకరించిన ప్రముఖ రచయిత్రి, 'కవి పబ్లికేషన్' అధినేత్రి కవిత బేతి గారికి ధన్యవాదాలు. అలాగే ఈ ధారావాహికను నవలగా మన ముందుకు తీసుకు రాబోతున్నందుకు కూడా వారికి గారికి కృతజ్ఞతలు. మీరందరూ సీరియల్ ను ఆదరించినట్లే నవలను కూడా ఆదరిస్తారని ఆశిస్తూ, 'ప్రతిపక్షం' దిన పత్రిక ఎడిటర్ గారికి మరొక్కమారు కృతజ్ఞతలు

(వ్యాస రచయిత 'కవి సాయంత్రం' సమూహ నిర్వాహకులు)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
9010223917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/
OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008

ప్రాంతీయం

ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత ఎన్నికలు

- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య.
- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కార్తీక్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



ప్రతిపక్షం, సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 14 : జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతం గా ప్రారంభమయ్యింది.ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య చౌటుకూరు మండలం లోని చౌటకూర్, సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ కేంద్రం లోని ఏర్పాట్లను,వసతులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్స్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం రెండవ విడతలో 229 సర్పంచ్ స్థానాలకు,1941 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కలెక్టర్ పర్యవేక్షణలో ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల పరిధిలో ఓటింగ్, కౌంటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని,436 కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని పరిశీలించడంతో పాటు, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడుపర్యవేక్షించడం జరిగిందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సుల్తాన్పూర్, తాడ్దాన్ పల్లి, గొంగ్లూరు , సంగు పేట, దాకూర్, మర్వెల్లి, వట్పల్లి, నాగులపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.



దుప్పట్లను పంపిణీ చేసిన పాలకుర్తి రాఘవేందర్ గౌడ్

ప్రతిపక్షం. ప్రతినిధి. మేడ్చల్, డిసెంబర్ 14: చలికి వణుకుతున్న నిరుపేదలు,వృద్ధులు, నిరాశ్రయులు,కూలీలు, యాచాకులకు మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి రాఘవేందర్ గౌడ్ దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం పట్టణంలో చలి అధికంగా ఉండటం వల్ల ఎంతో మంది నిరుపేదలు,వృద్ధులు, నిరాశ్రయులు ,కూలీలు,యాచాకులు చలికి వణుకుతూ ఇబ్బందులు పడుతున్నారని గమనించి దుప్పట్ల పంపిణీ చేశానాని ఆయన తెలిపారు.నిరు పేదలకు, ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ సమాజ సేవ చేస్తూనే ఉంటానని అన్నారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 14 : మండలంలోని కనకమామిడి , కేతిరెడ్డి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఓటింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి, ఫలితాలను వెంటనే ప్రకటించాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ పూర్తయ్యేంతవరకు పటిష్ట బందోబస్తు కొనసాగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తప్పకుండా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్ కుమార్, మండల అధికారిని సంధ్య, పోలీసులు ఉన్నారు.



సంగారెడ్డి సీఎస్ఐ చర్చ్‌లో ప్రాంతీయ జాతర మహోత్సవాలు

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14 : డబ్బులుంటేనే పూర్తిగా సంతోషంగా ఉంటామని అనుకోవద్దు, మనం మనశ్శాంతిగా ఉంటేనే సంతోషం, ఆ మన:శాంతి సిఎస్ఐ చర్చ్ ప్రాంగణం లోనే ఉంటది. ఇది మీకు తెలుసు కాబట్టే ఇక్కడ మీరు ఉంటున్నారు అని అన్నారు. సంగారెడ్డి సీఎస్ఐ చర్చ్ జాతర, క్రిస్టమస్ పండుగకు క్రైస్తవ సోదరి, సోదరీమణులకు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,మెదక్ బిషప్, వివిధ చర్చ్ ల ఫాదర్ లు హాజరయ్యారు. మీకు అందుబాటులో ఉన్నా లేకున్నా...మీ పనులు పూర్తి చేస్తునే ఉంటా అని అన్నారు. సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్,పలు ప్రాంతాల వందలాదిగా క్రైస్తవులు హాజరయ్యారు. క్రైస్తవ జాతర మహోత్సవంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఏసుక్రీస్తును స్మరిస్తూ పాటలు పాడిన యువతీ , యువకులు ఏసుక్రీస్తు నామ స్మరణతో సీఎస్ఐ చర్చ్ ప్రాంగణం మారుమోగింది. ప్రతి ఏడాది సంగారెడ్డి సీఎస్ఐ చర్చ్ లో నెల రోజుల పాటు జాతర మహోత్సవాలు జరుతాయి. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించిన జగ్గారెడ్డి క్రైస్తవ సోదరులతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



నూతన క్రికెట్ అకాడమీ ప్రారంభం

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14 : తెల్లాపూర్ పరిధిలో మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమీనీ ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ పరిధిలో క్రీడలకు సంబంధించిన అకాడమీలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, నాగరాజు, బాబ్జీ, కొమరయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అమ్డాపూర్ గ్రామ సర్పంచ్‌గా మద్యపాగ కృష్ణ



ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 14: మొయినాబాద్ మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అమ్డాపూర్ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మద్యపాగ కృష్ణ ప్రత్యర్థి జయరాజ్ పై 352 మెజార్టీ ఓట్లతో విజయం సాధించారు. దీంతో గ్రామంలో అంబరాన్నంటేలా సంబరాలు నిర్వహించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.



గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాయం

ప్రతిపక్షం, గుండాల, డిసెంబర్ 14: గుండాల మండల వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే గ్రామాల అభివృద్ధికి కీలకమని ఆయన ప్రజలకు స్పష్టం చేశారు.ప్రచార యాత్రలో గ్రామస్థులతో నేరుగా మాట్లాడిన ఆయన, గ్రామ పంచాయతీలే అభివృద్ధికి పునాది అని, బలమైన గ్రామస్థాయి నాయకత్వం ఉంటేనే ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరుతాయని తెలిపారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని అన్నారు."గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి కుటుంబం మెరుగైన జీవన ప్రమాణాలు పొందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ తరుపున గుండాల మండలంలో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న ఈ అభ్యర్థులు గెలిస్తే గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని, ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా సాగుతుందని, రైతులు, మహిళలు, యువత, కార్మికులకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ ఆర్, పి వి ఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓట్ చోరీపై దేశవ్యాప్త ఆందోళన

- పటాన్ చెరు పట్టణంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం, నిరసన ధర్నా

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14 : సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్కురి నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మద్దతుగా పటాన్ చేరు పట్టణ జాతీయ రహదారి పై బీజేపీ ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన దర్న చేపట్టారు. గత సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల్లో మహారాష్ట్ర బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మరియు వారి భాగస్వామ్య పార్టీలు ఓడిపోతయని అనేక సర్వేలు చెప్పినప్పటికీ ఎన్నికల కమిషన్ పై వత్తిడి తెచ్చి ఈవీఎం లను పూర్తిగా అక్రమ పద్ధతిలో మార్పులు చేస్తూ ఓట్ చోరికి మోదీ బీజేపీ ప్రభుత్వం పూనుకుంటుంది అని అన్నారు. బీహార్ ఎన్నికల్లో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు మధ్య రెండు లక్షల ఓట్ల తేడా ఉన్నది అని అన్నారు తెలంగాణ లో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు డిపాజిట్ రాకున్నా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడం ఓట్ చోరీ లో భాగమే అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నదని వచ్చే రోజుల్లో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతీన్, రాష్ట భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు గంగాధర్, రవి గౌడ్,నాయకులు సురేష్, సుధాకర్, యువరాజ్, రవి ముదిరాజ్ సతీష్,అక్షిత్, మహిళా నాయకురాలు జ్యోతి, సుగుణ, లక్ష్మీ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు



సంగారెడ్డిలో 86.96 % పోలింగ్

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14 : రెండవ విడత స్థానిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, పోలింగ్ 86.96%గా నమోదు కావడం జరిగిందని అన్నారు. ఆయా గ్రామాలలో కౌంటింగ్ ప్రక్రియా సరళంగా కొనసాగుతుందని, కౌంటింగ్ ప్రక్రియా పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు.



న్యూడెమోక్రసి అభ్యర్థి సీతారాములుని గెలిపించండి

ప్రతిపక్షం, గుండాల, డిసెంబర్ 14: జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గుండాల గ్రామపంచాయతీ న్యూ డెమోక్రసీ అభ్యర్థి కోరం సీతారాములు గెలుపు కోసం ఆదివారం గుండాల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం జరిగిన సభలో సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పునెం శ్రీనివాస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య దొర తదితరులు మాట్లాడారు. గత ఐదేళ్లుగా గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన కోరం సీతారాములు పార్టీలకు అతీతంగా ప్రజలను కలుపుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేశారని వారు తెలిపారు. ప్రభుత్వంతో పోరాడుతూ లక్షలాది రూపాయల నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు.కష్టజీవి, పేద ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా కోరం సీతారాములు నిలిచారని పేర్కొన్న నాయకులు, ఈసారి కత్తెర గుర్తుపై ఓటు వేసి ఆయనను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అలాగే కొన్ని పాలకవర్గ పార్టీలు అధికార బలంతో డబ్బు పంపిణీ చేసి ఎన్నికలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపిస్తూ, అలాంటి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ, టిఆర్ఎస్ తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పూడూరు పేరుతో జీహెచ్ఎంసీ వార్డును ఏర్పాటు చేయాలి

- ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేశ్ యాదవ్ లకు వినతి పత్రం అందజేత



ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, డిసంబర్ 14: పూడూరు పేరుతో జీహెచ్ఎంసి డివిజన్ వార్డును ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పూడూరు గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు ఎంపీ ఈటల రాజేందర్,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ లకు వేర్వేరుగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీని రెండుగా విభజించి మేడ్చల్, కిష్టాపూర్ పేర్లతో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని గుర్తు చేశారు.అయితే కిష్టాపూర్ పేరుతోడివిజన్ వార్డును ఏర్పాటు చేయడం పట్ల తమ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. పూడూరు గ్రామానికి 3500ఎకరాల రెవెన్యూ భూముల విస్తీర్ణం ఉందన్నారు.అంతేకాకుండా గ్రామంలో 4200మంది ఓటర్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు. దీంతోపాటుగా 14గ్రాములకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార కొనసాగుతుందన్నారు.గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పల్లె దవాఖాన,వెటర్నరీ ఆసుపత్రి,పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయంతో పాటు అద్భుతమైన వార్డు ఆఫీస్ ఉందన్నారు.పూడూరు గ్రామంతో పోల్చితే కిష్టాపూర్ లో కేవలం తక్కువ మంది ఓటర్ల జనాభా ఉందన్నారు.రెవెన్యూ విస్తీర్ణం సైతం పూడూరు కన్నా తక్కువగా ఉందని చెప్పారు. కిష్టాపూర్ మేడ్చల్ కు అనుబంధ గ్రామంగా కొనసాగుతూ వచ్చిందని తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ నాలబాపని నర్సింహరెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు సింగరేణి పోచయ్య,నీరుడి రఘు,మాజీ సొసైటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ తాళ్ళ జనార్ధన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ,గ్రామస్తులు పుట్నాల నర్సింహ,భాస్కర్ రెడ్డి,అశోక్ యాదవ్ ఉన్నారు.



ఓట్ చోరీకి పాల్పడే వారు ద్రోహులు. ఓటు హక్కు, రాజ్యాంగాన్ని కాపాడాలంటే బీజేపీని అధికారం నుంచి దింపేయాలి. కాంగ్రెస్ భావజాలాన్ని బలోపేతం చేయడం భారతీయుల బాధ్యత. దేశాన్ని కాపాడేది కాంగ్రెస్ ఒక్కటే. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ దేశాన్ని నాశనం చేస్తుంది. తన కొడుక్కు ఆపరేషన్ ఉన్నా వెళ్లలేదు. 140 కోట్ల మందిని కాపాడటమే ముఖ్యమని ర్యాలీకి వచ్చాను.

- ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే




పంచాయతీ ఎన్నికల్లో మెరిసిన యువత

ప్రతిపక్షం మిరుదొడ్డి, డిసెంబర్ 14: మండలంలో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించి స్థానిక రాజకీయాల్లో ఉత్సాహాన్ని నింపారు. మిడిదొడ్డి సర్పంచ్ గా స్వంతంత్రా అభ్యర్థి ఎలుముల మహేశ్వరి దేవ్ రాజ్ , లింగుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కిచ్చరి రమేష్ (టీఆర్ఎస్) గెలుపొందగా, కొండాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా జిగిరి అమర్ (భాజపా) విజయం సాధించారు. అలువాల గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గుర్రప్ప గారి ప్రమీలాదేవి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. ధర్మారం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా చెప్యాల శ్రీనివాస్ (భారాస) 163 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పెద్ద చెప్యాల గ్రామ సర్పంచ్‌గా కమటం అంకిత (ఇతరులు) 1207 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. మల్లుపల్లి గ్రామ సర్పంచ్‌గా కుమ్మరి కనకరాజు (భాజపా) 350 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. లక్ష్మీ నగర్ గ్రామ సర్పంచ్‌గా వజ్జపల్లి పెద్దల్లో స్వప్న (కాంగ్రెస్) 64 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో



విజయం సాధించారు. అందే గ్రామ సర్పంచ్‌గా కదారి యాదగిరి (భాజపా) 673 ఓట్ల మెజారిటీతో గెలిచారు. కాసులాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ముత్యాల బాబాయ్ (భారాస) 16 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల ఫలితాలతో మిరుదొడ్డి మండలంలో రాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. గెలుపొందిన సర్పంచ్ లకు గ్రామాభివృద్ధి కోసం ప్రజలు సహకారం అందించాలని స్థానికులు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

ర్యాలమడుగు సర్పంచ్ గా ఈగ రవి విజయం

ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 14: మెదక్ మండలం ర్యాలమడుగు సర్పంచ్ గా ఈగ. రవి విజయం సాధించారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఆంజనేయులుపై బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈగ.రవి 132 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి, గెలిపించిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.





రాంపూర్ సర్పంచ్ గా కాశబోయిన నాగమణి సుదర్శన్

ప్రతిపక్షం,చేగుంట,డిసెంబర్14: చేగుంట మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ కాశ బోయిన నాగమణి సుదర్శన్ ఉపసర్పంచ్ గా కాశబోయిన సిద్దిరాములు ఎన్నికయ్యారు. వార్డు సభ్యులుగా సిద్దిరాములు శారద బాలమణి నాగలక్ష్మి నాగులు రజనీకాంత్ విజయ్ నరేష్ ఎన్నికయ్యారు. సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



కొర్విపల్లి లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే రోహిత్

ప్రతిపక్షం ప్రతినిధి మెదక్ డిసెంబర్ 14 :- మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని కొర్విపల్లి గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్. శివాని దంపతులు తమా ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండో విడుత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొర్విపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే దంపతులు కలసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలు ఆదరిస్తున్నారని దానికి నిదర్శనమే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే కారణమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన అన్నారు.

సమస్యాత్మక కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 14: మెదక్ జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో, జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రాజ్ పల్లి, శంకరంపేట్ ఆర్, నార్సింగి, పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనంగా, కేంద్రాల సమీపంలో భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశ మార్గాలు, సిబ్బంది సమన్వయ అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ, ఓటర్లకు సురక్షిత, నిర్భయ, అనుకూల వాతావరణాన్ని



కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ రాజా శేఖర్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసైలు సిబ్బంది ఉన్నారు

సిద్ధిపేట 'పంచాయతీ'లో బీఆర్ఎస్ ప్రభంజనం

- సిద్దిపేట నియోజక వర్గంలో 91 గ్రామాల్లో 78 స్థానాల్లో బీఆర్ ఎస్ విజయం
- అక్కేనపల్లి సర్పంచ్ గా పోతరాజు రేణుక రమేష్ ఘన విజయం





ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట, డిసెంబర్ 14: సిద్ధిపేట జిల్లాలో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. 91 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ 78 పంచాయతీలలో విజయం సాధించి గులాబీ ప్రభంజనాన్ని సృష్టించింది. కాంగ్రెస్, బీజేపీ మరియు స్వతంత్ర అభ్యర్థులు కొంతమంది గ్రామాల్లో మాత్రమే విజయం సాధించారు. సిద్దిపేట అర్బన్ ప్రాంతంలో మిట్టపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి చింతల శ్రీనివాస్, బక్రిచేప్యాలా గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి జక్కుల శ్రీలత, వెల్లటూరు గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి, తడ్కపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి, ఎన్సాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్, పాండవాపురం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి అందె శంకర్, కిష్టసాగర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి వోలెం మౌనిక నరేందర్, నాంచారుపల్లి గ్రామంలో బీజేపీ అభ్యర్థి పురమాండ్ల నరసింహారెడ్డి, ఎల్లుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బాలకృష్ణ రెడ్డి గెలిచారు. సిద్దిపేట రూరల్ ప్రాంతంలో బండచెర్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నాగరాజు, బచ్చాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి దుర్గం ప్రేమలత, వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి దేవేందర్, సితారాంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి రత్నాకర్, తోర్నాల గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవి గోపినాథ్ రెడ్డి, చిన్నగుండవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి మెరుపుల వీరేంద్ర గౌడ్, మాచాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి గుమ్మడి బాల్ రాజ్, పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బట్టు భాస్కర్ రెడ్డి, రాంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కోదూరు మమతా రాజు గెలుపు సాధించారు. రఘువాపూర్, ఇర్కోడ్, చింత మడక, బుస్సాపూర్, పుల్లూర్, రావురూకులా గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు.నారాయణరావుపేట మండలంలో శేఖర్ రావుపేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి మునిగేల రాజు, గుర్రాలాగొంది గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆకుల స్వప్న హరీష్, బంజేర్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి యాడ భార్గవి చందు, ఇబ్రహీంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కుంభలా లక్ష్మి రాఘవ రెడ్డి, లక్ష్మిదేవిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పోతుల రమేష్, మాటిండ్లా గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పొన్నాల భాగ్యమ్మ సత్తయ్య, నారాయణరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎలారెడ్డి, కోదండరావుపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి, మల్యాల గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి, జక్కాపూర్ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి, గోపులాపూర్ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. నంగునూరు మండలంలో ఘనపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సాయిలు, అంకుషాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పద్మ బుచ్చ వీరయ్య, ముండ్రాయి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి చామంతి వెంకటేష్, సిద్దన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సంగు పురేందర్, కోనాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి, నాగారాజుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి, దర్గాపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పెంబర్ల శైలజ రమేష్ యాదవ్, మైసంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నరేష్ రెడ్డి, గట్లమల్యాల గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఇంగు నరేష్, తిమ్మాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి చేర్యాల రాజు, నర్మేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి శనిగరం స్వాతి బాబు, అక్కేనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పోతురాజ్ రేణుక రమేష్, కోండమురాజుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సిల్వని అరుణ బాయి, వేంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సంతోష్ రెడ్డి, అప్పలాయిచేరు గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పెద్దమల్ల సత్యం, జే.పి తండా గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రజిత రమేష్ నాయక్ గెలుపొందారు. ఖానాపూర్ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. చిన్న కోడూరు మండలంలో అల్లీపూర్, అనంతసాగర్ గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. చంద్లాపూర్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి గెలిచాడు. చెల్కలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నాగార్జున రెడ్డి, చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి అనిల్, చిన్నకోడూరు గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఇట్టబోయిన శ్రీనివాస్, చౌడారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి వాసు దేవచారి, గోనేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఇబ్రహింనగర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ములకల కుంటయ్య యాదవ్, కమ్మర్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి రేగుల శ్యామల దేవయ్య, కస్తూరిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి తాళ్లపల్లి స్వామి, కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి రాజిరెడ్డి, మాచాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి యాట సత్యలక్ష్మి యాదయ్య, మైలారాం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సరిత హరీష్, మల్లారాం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి లెక్కల పల్లి హరీష్, ఓబులాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి రేఖ పర్శరాములు, పెద్దకోడూరు గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సామల సునీత మధు, రామంచా గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్ర భవాని నవీన్, రాంగాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కె నిర్మల రవీందర్ రెడ్డి, శంకరాయకుంట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాకు మహేష్, విఠలాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నాగరాణి ఎల్లం యాదవ్, ఎల్లాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి సిద్దుల రాజు, ఎల్లమ్మజాల్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి వంకాయల రేఖా సంతోష్ విజయం సాధించారు. ఈ ఫలితాల ద్వారా సిద్ధిపేట జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ 78 పంచాయతీలలో ఆధిపత్యాన్ని చూపిస్తూ గులాబీ ప్రభంజనం సృష్టించింది. కాంగ్రెస్, బీజేపీ మరియు స్వతంత్ర అభ్యర్థులు కొన్ని ప్రత్యేక గ్రామాల్లో పరిమిత విజయం సాధించారు.



రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నేత మృతి

ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 14: మండలం పరిధిలోని ముట్రాజ్ పల్లి వద్ద బైకు అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో బైకుపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గజ్వేల్ మండలం కోముటిబండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేకు భాస్కర్ (35), గౌరారం నుండి గజ్వేల్ వస్తున్న క్రమంలో రోడ్డు మూలమలుపు వద్ద తను నడుపుతున్న వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్లు ఢీకొంది దీంతో భాస్కర్ తీవ్రగాయాలతో అపస్మాక స్థితిలో ఉండగా అంబులెన్స్ పై హైదరాబాద్ తరలిస్తుండగామార్గమధ్యలో మృతి చెందాడు. భాస్కర్ కు సాయి, వేదవర్ధన్ చిన్నారులతోపాటు భార్య కవితలు ఉన్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా రెండవ విడత ఎన్నికలు

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 14 : మెదక్ నియోజకవర్గంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఎలాంటి అశాంతి ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సక్రమ నిర్వహణను పర్యవేక్షించారు. ఈ విడతలో మెదక్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో మొత్తం 84 గ్రామ పంచాయతీలకు పోలింగ్ నిర్వహించబడింది. వాటిలో మెదక్ మండలంలో 21, రామాయంపేటలో 16, చిన్న శంకరంపేటలో 31, నిజాంపేట్ లో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఫలితాల ప్రకారం, మెదక్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులు 14, బిఆర్ఎస్ అభ్యర్థులు 6, బీజేపీ అభ్యర్థి 1 గెలుపొందగా, రామాయంపేటలో 8 కాంగ్రెస్, 4 బిఆర్ఎస్, 4 బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. చిన్న శంకరంపేటలో 14 కాంగ్రెస్, 9 బిఆర్ఎస్, 1 బీజేపీ అభ్యర్థి గెలిచినప్పటి క్రమంలో 7 మంది స్వతంత్ర సర్పంచులు కూడా విజయం సాధించారు. నిజాంపేట్ లో 8 కాంగ్రెస్, 4 బిఆర్ఎస్, 4 బీజేపీ అభ్యర్థులు గెలిచారు. మొత్తం 84 గ్రామ పంచాయతీలలో 44 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం జరిగింది. ప్రత్యేకంగా, మెదక్ మండలం మాచవరం గ్రామంలో జరిగిన పోటీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రముఖ విద్యావేత్త, సిద్ధార్థ్ స్కూల్స్ యజమాని శ్రీనివాస్ చౌదరి మరియు భారత రాష్ట్ర సమితి నాయకుడు దాసరి సాంబశివరావు మధ్య పోటీ తీవ్ర స్థాయిలో కొనసాగింది. ఈ గ్రామంలో సుమారు కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పోటీలో దాసరి సాంబశివ రావు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం విశేషం. మొత్తం మీద, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. కాంగ్రెస్ పార్టీ కొన్ని మండలాల్లో బలమైన స్థానం ప్రదర్శించగా, బిఆర్ఎస్ మరియు స్వతంత్ర అభ్యర్థులు కూడా కొన్ని చోట్ల తమ ప్రభావాన్ని చూపించారు.




పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

ప్రతిపక్షం సిద్దిపేట, డిసెంబర్ 14: జిల్లాలో ఆదివారం 10 మండలాల్లో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా ఎంపిడిఓ లకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు వెబ్ కాస్టింగ్ ను మానిటర్ చెయ్యాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఈడిఎం ఆనంద్ తదితరులు ఉన్నారు.

అక్బర్‌పేట–భూంపల్లి మండలంలో బీఆర్ఎస్‌కు ఆధిక్యం

ప్రతిపక్షం. అక్బర్‌పేట–భూంపల్లి , డిసెంబర్ 14: సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని గ్రామపంచాయతీలకు జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మండలంలోని మొత్తం 19 గ్రామపంచాయతీలకు గాను మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగతా 16 గ్రామపంచాయతీలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. భూంపల్లి గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన రంగయ్యగారి జన్నరెడ్డి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అక్బర్‌పేటలో కుమార్ బిఆర్ఎస్ తరపున గెలుపొందారు. రామేశంపల్లిలో తడకపల్లి రజిత బిఆర్ఎస్ పార్టీ నుంచి విజయం సాధించారు. పోతరెడ్డిపేటలో మౌనిక ఎసురాజు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. ఖాజీపూర్ గ్రామంలో కాపర్ల భాగ్యమ్మ చిరంజీవి ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. చిట్టాపూర్‌లో కరిపే వర్షిని దయాకర్ బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. చిన్న నిజాంపేట్‌లో పేరాల మహేష్ బీజేపీ పార్టీ నుంచి విజయం సాధించగా, కూడవెల్లిలో ఎనగంటి రాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచారు. చౌదరపల్లిలో కొత్త నాగరాజు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. బేగంపేటలో అన్నబోయిన చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అల్మాసిపూర్ గ్రామపంచాయతీలో మిరపురం పద్మ బిఆర్ఎస్ పార్టీ తరపున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బొప్పాపూర్‌లో మాధవనేని భాను ప్రసాద్ బీజేపీ పార్టీ నుంచి గెలుపొందారు. ఎనగుర్తిలో పోసుగారి ప్రేమలత ప్రభాకర్ బిఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించారు. జంగపల్లిలో పాతురి లావణ్య స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మోతే గ్రామంలో మద్ది శ్రీనివాస్ గౌడ్ ఇండిపెండెంట్‌గా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. నగరం గ్రామపంచాయతీలో అరుట్ల నిర్మల బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందగా, రుద్రారంలో చంద్రకళ కనుకయ్య స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. తాళ్లపల్లిలో నీళ్ల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరారెడ్డిపల్లిలో బాల మల్లేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. మొత్తం 19 గ్రామపంచాయతీలకు గాను బిఆర్ఎస్ పార్టీ 8 స్థానాలను కైవసం చేసుకోగా, కాంగ్రెస్ పార్టీ 3 స్థానాలు దక్కించుకుంది. బీజేపీ పార్టీ 2 గ్రామపంచాయతీలలో విజయం సాధించగా, 6 గ్రామ పంచాయతీలలో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. అక్బర్ పేట-భూంపల్లి మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఉత్సాహభరితంగా సాగి ప్రజాస్వామ్య పండుగను తలపించాయి.



ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేదు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకుంటే వచ్చే ఎన్నికల వరకు ఎందుకు? గత ఎన్నికల్లోనే పోటీ చేసేవాడిని. 5-6 ఏళ్ల తర్వాత సంగతి చెప్పమంటే ఏం చెబుతాం. జనసేన ప్రధాన కార్యదర్శిగా కంటే జనసేన కార్యకర్త అనిపించుకోవడంలోనే సంతృప్తి ఉంటుంది.

- నటుడు, ఎమ్మెల్సీ నాగబాబు

ఓట్ చోరీ తోనే గెలిచారు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 14: బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఓట్లను చోరీ చేసి గెలుస్తోందని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని వ్యాఖ్యానించారు. ఇవాళ(ఆదివారం) ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్'పై మహా ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో పాల్గొని ప్రసంగించారు ప్రియాంక గాంధీ. కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, బీహార్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. ఓటుకు రూ. 10వేలు ఇస్తుంటే ఎన్నికల సంఘం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ ప్రజల ఆత్మవిశ్వాసం కోల్పోయారని ఆక్షేపించారు. మోదీ తప్పు చేశారు కాబట్టే పార్లమెంట్‌లో తాము మాట్లాడుతుంటే తమ కళ్లలోకి కళ్లు పెట్టి కూడా చూడలేరని విమర్శించారు ప్రియాంక గాంధీ. ప్రజలకు మోదీ, అమిత్ షాలపై నమ్మకం పోయిందని ఎద్దేవా చేశారు. దేశం ఐక్యంగా ఉండటం, న్యాయం కోసం రాహుల్‌గాంధీ 8 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని వివరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వయసులో కూడా ప్రజల కోసం పోరాడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓట్ల రక్షణ, రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షణ కోసం తాము పోరాడుతామని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.



విశ్వ వీక్షణం



బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 14: భారతీయ జనతా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీహార్ మంత్రి నితిన్ నబిన్‌ను ఆ పార్టీ నియమించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారం జారీ చేసిన అధికారిక ఉత్తర్వులో ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన నియామకాన్ని పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదించినట్లు పేర్కొన్నారు. నితిన్ నబిన్ పదోన్నతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. పార్టీలో ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్న అంకితభావంతో కూడిన కార్యకర్తగా ఆయనను అభివర్ణించారు. కాగా, నితిన్ నబిన్ ప్రస్తుతం సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్నారు. ఐదుసార్లు బీహార్ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన కాయస్థ వర్గానికి చెందినవారు. ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానాన్ని నితిన్ నబిన్ భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది.




మంచుకురిసే వేళలో సుందర కాశ్మీరం

జమ్మూకాశ్మీర్‌లోని పలు ప్రాంతాలు మంచుతో నిండిపోతున్నాయి. ఎటువైపు చూసినా కనుచూపు మేరలో హిమపాతం దర్శనమిస్తోంది. మంచు దుప్పటి కప్పుకున్న కాశ్మీర్ అందాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఎక్కడ చూసినా పర్యాటకుల సందడే కనిపిస్తోంది. ఇటు భారీ మంచుతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే ట్రాకులపై భారీగా మంచు పేరుకుపోవడంతో పలు ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ దెబ్బతింది. అధికారులు స్నో కట్టర్ తో ట్రాక్ క్లియరెన్స్ పనులు కొనసాగిస్తున్నారు. పలు ప్రాంతాలలో రైలు సర్వీసులను నిలిపివేశారు. శ్రీనగర్ రైల్వే స్టేషన్ మంచుతో నిండిపోయింది. కంటిన్యూ హిమపాతం ఉన్నప్పటికీ రైల్వే కనెక్టివిటీకి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. స్నోకట్టర్‌లతో మంచు తొలగిస్తున్న దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. ఎప్పటికప్పుడు మంచు తొలగిస్తుండడంతో జమ్మూ-శ్రీనగర్ హైవేపై వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. మరో రెండు రోజులపాటు మంచు భారీగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలలో దట్టమైన మంచు కురుస్తుందని వెల్లడించింది. శుక్రవారం నుంచి సోమవారం మధ్యలో కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ హిమపాతం కురిసే అవకాశం ఉందని చెప్పింది. న్యూ ఇయర్ నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో మంచు అందాల మధ్య పర్యాటకులు ఎంజాయ్ చేశారు.

- షఫి











భారత్ నుంచి బంగ్లాదేశ్ వ్యతిరేక కార్యకలాపాలను అనుమతించం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 14: భారత్‌పై బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం చేసిన ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. బంగ్లాదేశ్ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎలాంటి రాజకీయ కార్యకలాపాలను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛాయుత ఎన్నికలకు తమ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించింది. ఢాకాలోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సమన్లు పంపడం, భారత భూభాగం నుంచి మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎంఈఏ తాజాగా స్పందించారు. ఇండియాలో ఉంటున్న హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌కు చెందిన కొందరు నేతలు బంగ్లా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు ఢాకా చేసిన ఆరోపణలను ఎంఈఏ ఖండించింది. బంగ్లాదేశ్‌లో శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరగాలని ఇండియా కోరుకుంటోందని మరోసారి తెలిపింది. స్నేహపూర్వకమైన బంగ్లా ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను తమ భూభాగంపై అనుమతించేది లేదని స్పష్టం చేసింది. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడంతో పాటు అంతర్గత శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్టు తెలిపింది.



మోడీ టార్గెట్‌గా.. ఓట్ చోరీ ర్యాలీ

- మండిపడిన బీజేపీ నేత

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 14: రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'ఓట్ చోర్' ర్యాలీపై బీజేపీ విరుచుకుపడింది. ర్యాలీ ఉద్దేశం చాలా స్పష్టమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గద్దె దిగాలన్న ఏకైక లక్ష్యంతోనే ఈ ర్యాలీని నిర్వహిస్తున్నారని విమర్శించింది. ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు చేసిన వివాదాస్పద నినాదాలే ఇందుకు నిదర్శనమని పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వ్యతిరేకంగా ఆయన పాలనకు చరమగీతం పాడాలంటూ కొందరు కార్యకర్తలు నినాదాలు చేస్తున్న వీడియోను బీజేపీ షేర్ చేసింది 'కాంగ్రెస్ ఎజెండా ఏమిటనేది చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఇది ఎస్ఐఆర్ గురించో, సంవిధాన్ పే వార్ గురించో కాదు. ఎస్ఐఆర్ పేరుతో ప్రధాని మోదీని గద్దె నుంచి తప్పించాలనుకుంటున్నారు. ఇటీవలే ఈసీఐని కూడా రాహుల్ గాంధీ బెదిరించారు. ఇంతవరకూ కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోదీపై 150 సార్లు అవమానకర వ్యాఖ్యలు చేసింది' అని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. అందరూ గౌరవించే మోదీని అగౌరవపరిస్తే ప్రజలు ఎంత మాత్రం సహించరని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలను తాను వినలేదని, అయితే జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఇలాంటి స్లోగన్లు ఇవ్వడం ద్వారా ప్రజల సెంటిమెంట్లను అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందని చెప్పక తప్పదని అన్నారు. మోదీని, ఆయన కుటుంబ సభ్యులను అవమానపరిచిన ప్రతిచోటా ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూ వస్తున్నారని చెప్పారు.

మెక్సికో 50 శాతం సుంకాలపై చర్యలు

అమెరికా బాటలోనే మెక్సికో కూడా భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం టారీఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. ఆటో పార్ట్స్, లైటర్ కార్స్, బొమ్మలు, బట్టలు, టెక్స్‌టైల్స్, ప్లాస్టిక్స్, ఫర్నిచర్, ఫుట్‌వేర్, స్టీల్, హౌస్‌హోల్డ్ అప్లయెన్సెస్, లెథర్ గూడ్స్, అల్యూమినియం, పేపర్, గ్లాస్, సోప్స్, కార్డ్‌బోర్డ్, మోటార్ సైకిల్స్, పర్‌ఫ్యూమ్స్, కాస్మెటిక్స్‌తో పాటు మరికొన్ని వస్తువులపై మెక్సికో ప్రభుత్వం 50 శాతం టారీఫ్ విధించింది. మెక్సికో తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా భారత ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం పడనుంది. మెక్సికో నిర్ణయంపై భారత ప్రభుత్వం స్పందించింది.



విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం మెక్సికో నిర్ణయంపై భారత్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. 'భారత ఎగుమతిదారుల బాగుకోసం తగిన చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం మెక్సికో చర్చలు జరుపుతాం' అని ప్రభుత్వ ఉన్నతాధికారి అన్నట్లు సమాచారం. ఆ అధికారి పీటీఐతో చెప్పిన వివరాల మేరకు.. బిల్లు పాస్ అవ్వడానికి ముందు కూడా భారత్, మెక్సికోతో చర్చలు జరిపింది. ఇప్పుడు కూడా రెండు దేశాలకు లాభం చేకూరేలా సమస్య పరిష్కారం కోసం ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్.. మెక్సికో మినిస్ట్రీ ఆఫ్ ఎకానమీతో చర్చలు జరుపుతోంది.



ఆటలు

@prathipaksham
prathipaksham tv telugu



పాక్‌ను చిత్తుచేసిన యువభారత్

అండర్ 19 ఆసియాకప్‌లో యువ భారత్ వరుస విజయాలతో దుమ్మురేపుతున్నది. తమ తొలి మ్యాచ్‌లో యూఏఈపై ఘన విజయం సాధించిన టీమ్ఇండియా..తాజాగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. ఆదివారం జరిగిన పోరులో యువ భారత్ 90 పరుగుల తేడాతో పాక్‌పై భారీ విజయం అందుకుంది. భారత్ నిర్దేశించిన 241 పరుగుల లక్ష్యఛేదనలో పాక్ 41.2 ఓవర్లలో 150 పరుగులకు కుప్పకూలింది. హుజైఫా ఎహసాన్(70) అర్ధసెంచరీ మినహా అందరూ సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు. కనిష్క్ చౌహాన్(3/33), దీపేశ్ దేవేంద్రన్(3/16) ధాటికి పాక్ బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు. భారత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన పాక్ స్వల్ప స్కోరుకు పరిమితమైంది. అంతకుముందు హైదరాబాదీ ఆరోన్ జార్జ్(85), కనిష్క్ చౌహాన్(46) రాణించడంతో యువ భారత్ 46.1 ఓవర్లలో 240 పరుగులు చేసింది. సయ్యమ్, సుభాన్ మూడేసి వికెట్లు తీశారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలకమైన కనిష్క్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.



సౌతాఫ్రికాపై భారత్ విజయం

సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ ముందంజ వేసింది. చండీగఢ్ దారుణ ఓటమిని మరిపిస్తూ ధర్మశాలలో టీమ్ఇండియా దుమ్మురేపింది. ఆదివారం జరిగిన మూడో టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో(25 బంతులు మిగిలుండగానే) ఘన విజయం సాధించింది. తద్వారా సిరీస్‌లో 21తో ముందంజ వేసింది. టాస్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ మరో ఆలోచన లేకుండా సఫారీలను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఇదే అదనుగా అర్ష్‌దీప్‌సింగ్(2/13), హర్షిత్‌రానా(2/34), వరుణ్‌చక్రవర్తి(2/11), కుల్దీప్‌యాదవ్(2/12) ధాటికి దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 117 పరుగులకే కుప్పకూలింది. ఆదిలో అర్ష్‌దీప్‌సింగ్, రానా..సఫారీల టాపార్డర్ పనిపట్టగా, మిగతా పనిని మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌తో పాటు కుల్దీప్ కానిచ్చేశారు. లక్ష్యాన్ని టీమ్ఇండియా 15.5 ఓవర్లలో 120/3 స్కోరు చేసింది. అభిషేక్‌శర్మ(35), గిల్ (28), తిలక్‌వర్మ(26 నాటౌట్) రాణించగా, కెప్టెన్ సూర్యకుమార్ మరోమారు విఫలమయ్యాడు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి దక్షిణాఫ్రికాను ఆదిలోనే దెబ్బతీసిన అర్ష్‌దీప్‌సింగ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 పోరు ఈనెల 17న లక్నోలో జరుగనుంది. దక్షిణాఫ్రికాతో మూడో టీ20లో భారత పేసర్లు అదరగొట్టారు. గత మ్యాచ్‌లో ధారాళంగా పరుగులు సమర్పించుకున్న మన పేసర్లు తమదైన పేస్‌తో నిప్పులు చెరిగారు. పిచ్ పరిస్థితులను అనుకూలంగా మలుచుకుంటూ మొదట్లోనే సఫారీలను కోలుకోలేని దెబ్బకొట్టారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ నాలుగో బంతికే ఓపెనర్ రెజా హెండ్రిక్స్(0)ను అర్ష్‌దీప్‌సింగ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. స్వింగ్‌ను సరిగ్గా అర్థం చేసుకోని హెండ్రిక్స్ తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. హర్షిత్ రానా రెండో ఓవర్‌లో ఈసారి డికాక్(1) ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. దీంతో దక్షిణాఫ్రికా 1 పరుగుకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఇదే జోరులో రానా బౌలింగ్‌లో బంతిని వికెట్ల మీదకు ఆడుకున్న డెవాల్డ్ బ్రెవిస్(2) మూడో వికెట్‌గా వెనుదిరుగడంతో స్కోరు 7 పరుగులకు 3 కీలక వికెట్లు కోల్పోయింది. అయితే ఓవైపు సహచరులు వరుసగా వెనుదిరుగుతున్నా..కెప్టెన్ మార్క్మ్ సాధికారిక అర్ధసెంచరీతో తన విలువ చాటుకున్నాడు. టీమ్ఇండియా బౌలర్లకు దీటుగా ఎదురొడ్డి నిలుస్తూ వికెట్‌ను కాపాడుకునే ప్రయత్నం చేశాడు. స్టబ్స్(9), కార్బిన్ బాచ్(4) ఇలా వచ్చి అలా వెళ్లారు. టాపార్డర్‌ను అర్ష్‌దీప్‌సింగ్, రానా పనిపడితే మిడిలార్డర్‌ను హార్దిక్‌పాండ్యా, శివమ్‌దూబే దెబ్బతీశారు.




స్క్వాష్.. ప్రపంచ విజేతగా భారత్

భారత క్రీడాకారులు విశ్వవేదికపై మెరవడం కొత్తేమీ కాదు. టెన్నిస్, బ్యాడ్మింటన్‌లోనూ అంతర్జాతీయ పతకాలు సాధించారు మనోళ్లు. అయితే.. స్క్వాష్ ఆటలో మాత్రం ఏళ్లుగా ఊరిస్తున్న ప్రపంచకప్‌ను తొలిసారి ఒడిసిపట్టింది మన జట్టు. ఆ గేమ్ చరిత్రలో మొట్టమొదటిసారి వరల్డ్ ఛాంపియన్‌గా అవవతరించింది భారత బృందం. ఆదివారం జరిగిన ఫైనల్లో 30తో హాంకాంగ్‌ను చిత్తు చేసిన జోష్న, అభ్యయ్, అనాహత్ టీమ్ స్క్వాష్‌లో నవ శకానికి నాంది పలికారు. స్క్వాష్ ప్రపంచ కప్‌లో తొలిసారి ఫైనల్ ఆడిన భారత బృందం సంచలన ఆటతో విజేతగా అవతరించింది. టోర్నీ ఆరంభం నుంచి ప్రత్యర్థులకు చెక్ పెడుతూ వచ్చిన జోష్నా చిన్నప్ప, అభయ్ సింగ్, అనాహత్ సింగ్ బృందం.. ఫైనల్లోనూ జోరు చూపి హాంకాంగ్‌కు చెక్ పెట్టింది. చెన్నైలో జరిగిన ప్రపంచకప్‌లో సొంత ప్రేక్షకుల మద్దతుతో గొప్పగా ఆడిన ఈ త్రయం సరికొత్త చరిత్ర లిఖించింది. గతంలో కాంస్యంతోనే సరిపెట్టుకున్న భారత్‌ను విశ్వ విజేతగా నిలిపారీ యువకెరటాలు. ఫైనల్లో జోష్నా జట్టుకు తొలి విజయం అందించింది. 97వ ర్యాంకర్ జోష్నా ప్రత్యర్థి కా యూ లీపై 73, 27, 75, 71తో గెలుపొందింది. ఆమె విజయంతో స్ఫూర్తి పొందిన అభయ్ 71, 74, 74తో అలెక్స్ లా, అనాహత్ 72, 72, 75తో టొమాటో హోపై విజయంతో కప్ కొల్లగొట్టింది భారత బృందం. ఇది మాకు చాలా పెద్ద విజయం. టోర్నీలో ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లు ఆడాం. సెమీఫైనల్లో ఈజిప్టుపై, ఫైనల్లో హాంకాంగ్‌పై ఒత్తిడిని ఎదుర్కొన్నాం. అయితే.. జట్టుకు అవసరమైన ప్రతిసారి ఈ ముగ్గురు గొప్పగా ఆడారు అని కోచ్ హరీందర్ సింగ్ తెలిపాడు.




ఐఐటీ హైదరాబాద్‌లో స్పోర్ట్స్ మీట్

కంది ఐఐటీ హైదరాబాద్‌లో 58వ ఇంటర్ స్పోర్ట్స్ మీట్ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. దేశంలోని 23 ఐఐటీల నుంచి 2500 మంది ప్లేయర్లు ఇందులో పోటీపడుతున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీనియర్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్‌తో కలిసి ఆమె ఈ పోటీలను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఐఐటీ హైదరాబాద్‌లోని అథ్లెటిక్స్ గ్రౌండ్‌లో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమైంది. ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి.ఈనెల 24 నుంచి 29 వరకు దాదాపు 2 వేల మంది సిబ్బంది పాల్గొనే 30వ ఇంటర్ ఐఐటీ స్టాఫ్ స్పోర్ట్స్ మీట్ జరగనున్నది. వేడుకల ప్రారంభోత్సవంలో భాగంగా సైనిక బ్యాండ్‌లతో ఐఐటీ బృందాల గ్రాండ్ మార్చ్ ఫాస్ట్, స్పిక్ మెకేతో సహా సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ప్రముఖుల ప్రసంగాలు క్రీడాకారులను ఆకట్టుకున్నాయి.



చాంపియన్ హంగామా

రోషన్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'చాంపియన్'. అనస్వర రాజన్ కథానాయిక. ప్రదీప్ అద్వైతం దర్శకుడు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ప్రచారాన్ని వేగవంతం చేశారు. అందులో భాగంగా ఈ నెల 16న ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఈ క్రమంలో ట్రైలర్ అనౌన్స్‌మెంట్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియోలో రోషన్ నటన ఆకట్టుకున్నది. ఇప్పటికే విడుదలైన పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలిచాయని, ఈ నెల 16న విడుదల కానున్న ట్రైలర్.. ఈ సినిమాపై అంచనాలు మరింత పెంచుతుందని మేకర్స్ చెబుతున్నారు. నందమూరి కల్యాణ్‌చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఆర్ మధీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, కళ: తోట తరణి, సమర్పణ: జీ స్టూడియోస్.



కథతోనే...

సీనియర్ హీరోల పాలిటి వరంగా మారారు కన్నడ కస్తూరి ఆషికా రంగనాథ్. 'నా సామిరంగ'లో అక్కినేని నాగార్జునకు జోడీగా ఆకట్టుకున్న ఆషికా.. 'విశ్వంభర'లో మెగాస్టార్‌తో కూడా కలిసి నటించారు. ఈ సినిమా సమ్మర్‌లో విడుదల కానుంది. ఆమె రాబోతున్న సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇందులో మరో సీనియర్ హీరో రవితేజతో జత కట్టారామె. తమ ఏజ్ గ్రూప్ హీరోలతోనే నటిస్తామంటూ చాలామంది హీరోయిన్లు పంతంపట్టి కూర్చుంటున్న నేటి తరుణంలో ఆషికా సీనియర్ హీరోయిన్ల పాలిటి వరంగా మారింది. ఈ విషయంపై ఇటీవల ఆమె మాట్లాడుతూ 'నాకు పాత్ర ముఖ్యం. మంచి కథ, అభినయానికి అవకాశం.. ఈ రెండూ ఉంటే కాంబినేషన్ల గురించి ఆలోచించను. నా దృష్టిలో ఏ సినిమాకైనా కథే హీరో. ఆ కథతో నేను జోడీ కడతా. అవకాశాలకోసం కథలో లేని పాత్రల్ని మాత్రం చేయను. చిరంజీవి, నాగార్జున, రవితేజ లాంటి లెజెండ్స్‌తో పనిచేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నా.' అన్నారు ఆషికా రంగనాథ్.




'విధాత' ట్రైలర్ లాంచ్

ఏబీసీ ప్రొడక్షన్ పతాకం పై భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రదారులుగా మణికంఠ రాజేంద్ర బాబు దర్శకత్వం లో అప్పిన పల్లి భాస్కరాచారి నిర్మించిన చిత్రం "విధాత". వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ సినిమా పరిశ్రమలో అవకాశాల కోసం ఎంతో ప్రయత్నించాను. ఇక్కడ లభించని అవకాశం మా ఊరిలో మా ప్రొడ్యూసర్ భాస్కరాచారి గారి రూపంలో దక్కింది. నేను షార్ట్ ఫిలిం చేద్దామనే ప్రయత్నంలో ఉండగా, ఆయన సినిమా చేద్దామని ప్రపోజల్ చేశారు. మా ఇంటికే వచ్చి ఆయన ఆఫర్ ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ సినిమాలో కీలక పాత్రలో భాస్కరాచారి గారు నటించారు. ఈ సినిమాను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించడమే కాదు ముఖ్య పాత్రలో ఎంతో డెడికేషన్ తో నటించారు. ఒక సీన్ కోసం రోజంతా భోజనం చేయకుండా ఉండి నటించారు. మా విధాత సినిమాకు మీరంతా సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.

4కెలో 'నువ్వు నాకు నచ్చావ్' రీరిలీజ్

24 ఏళ్ళ క్రితం 2001 సెప్టెంబర్ 6 న తెలుగు తెర పై ఒక మ్యాజిక్ జరిగింది. అదే " నువ్వు నాకు నచ్చావ్ " సినిమా. ప్రేక్షకులకు విందు భోజనం తిన్నంత ఆత్మ సంతృప్తి. ఇప్పటికి చాలా సార్లు ఈ చిత్రాన్ని వీక్షించినా కూడా ఇంకా బోర్ కొట్టనంత రిపీట్ వేల్యూ ఉన్న కంటెంట్ ఇది. అందుకే 2026 కొత్త సంవత్సరాన్ని ఈ సినిమా తో చిల్ కావడానికి పూర్తి సాంకేతిక హంగులతో 4 కె లో రీ రిలీజ్ కి సిద్ధం అయ్యింది. ఈ సినిమా అప్పట్లో విదేశాల్లో పూర్తి స్థాయిలో రిలీజ్ కాలేదు. ఆ లోటు ని తీర్చడం కోసం కూడా ఈ సినిమా జనవరి 1 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తీస్తున్నప్పుడే నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ ఇది ఒక గొప్ప సినిమా అవుతుందనే నమ్మకంతోనే ఉన్నారు. విక్టరీ వెంకటేష్ ని సరికొత్త పంథా లో ఆవిష్కరించిన సినిమా ఇది. 'నువ్వే కావాలి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ భాస్కర్ త్రివిక్రమ్ ఫుల్ జోష్ తో చేసిన సినిమా ఇది. అప్పటికే త్రివిక్రమ్ కి 'మాటల మాంత్రికుడు' అనే ఇమేజ్ వచ్చేసింది. ఇప్పటికీ ఈ సినిమాలోని డైలాగ్స్ మార్మోగుతూనే ఉన్నాయి. ఇక కోటి సంగీతం, సిరివెన్నెల భువన చంద్ర ల సాహిత్యం ఎవర్ గ్రీన్. ఆర్తి అగర్వాల్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, ఎప్పటికీ గుర్తుండి పోతారు. ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, సునీల్, చంద్ర మోహన్, ఎంఎస్ నారాయణ.. ఇలా చెప్పుకుంటూ పోతే అందరివీ గుర్తుండిపోయే పాత్రలే. నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ " తెలుగు సినిమా చరిత్రలో ఓ మైలురాయి అయిన "నువ్వు నాకు నచ్చావ్" ఇప్పుడు 4K లో తిరిగి థియేటర్లలోకి వస్తోంది. ఇది కేవలం రీరిలీజ్ కాదు. జనవరి 1, 2026 - కొత్త సంవత్సరాన్ని కుటుంబంతో కలిసి నవ్వులు పూయిస్తూ ప్రారంభించడానికి ఇదే సరైన సమయం. 25 ఏళ్లుగా రకరకాల మాధ్యమాల్లో ఆస్వాదిస్తున్న ఈ అనుభూతిని ఇప్పుడు థియేటర్ల లో సంపూర్ణంగా ఆస్వాదించండి. ఈ సినిమా షూటింగ్ 87 రోజులు జరిగింది. ప్రతి రోజూ నాకు గుర్తుంది. ఎక్కడ ఏమేం తీశామో, ఎలా తీశామో, ఒక టీమ్ వర్క్ లాగా ఎంత ఇష్టపడి పని చేశామో అన్నీ గుర్తున్నాయి " అని చెప్పారు.



Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200